LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ సంపుటి 14, సంచిక ,242 పేజీలు -12 గురువారం -02 - జులై - 2026 వెల రూ.2/-


## ఆదాయ సమీకరణపై అధికారులు

# సీరియస్‌గా దృష్టిసారించాలి

### వివిధ శాఖలు సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలి

- "హెచ్ఎండీఏ, టీజీఐఐసీ ఆదాయ సమీకరణపై దృష్టిసారించాలి
- వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్, ఇతర శాఖలకు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలి



హైదరాబాద్: రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదాయ సమీకరణపై అధికారులు సీరియస్‌గా దృష్టి సారించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ శాఖలు సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఆదాయ సమీకరణపై అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. "హెచ్ఎండీఏ, టీజీఐఐసీ ఆదాయ సమీకరణపై దృష్టిసారించాలి. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్, ఇతర శాఖలకు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలి. ఆదాయ సమీకరణ కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసుకుని నిరంతరం ఫాలో అప్ చేయాలి. ఏఐ టెక్నాలజీని ఉపయోగించి లబ్ధిదారుల జాబితాను డీబీటీకి అను సంధానం చేసుకోవాలి. పెండింగ్ ప్రాజెక్టులు, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా బడ్జెట్‌ను తయారు చేసుకోవాలి. భూసేకరణను మొదటి ప్రాధా న్యతగా తీసుకోవాలి. ఊహాజనిత బడ్జెట్ కాకుండా వాస్తవికత ఆధారంగానే బడ్జెట్‌ను రూపొందించుకోవాలి. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాలి" అని సీఎం దిశానిర్దేశం చేశారు.




## టీఆర్ఎస్...టైటిల్ వార్...

## కవిత పార్టీకి షాక్...

- కవిత పార్టీ పేరుపై అభ్యంతరాల వెల్లువ.. ఈసీకి 700 ఫిర్యాదులు
- కవిత కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)' పేరుపై అభ్యంతరం
- కేంద్ర ఎన్నికల సంఘానికి దాదాపు 700 అభ్యంతరాలు
- ఫిర్యాదు చేసిన వారిలో అత్యధికం బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలే
- అభ్యంతరాలను పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనున్న ఈసీ

## రేవంత్, భట్టి విక్రమార్క ఒకే వేదికపై వేర్వేరు లెక్కలు చెప్పారు.. ఎవరి లెక్కలు నిజం?



- శిల్పకళావేదిక సాక్షిగా రేవంత్, భట్టి విక్రమార్క అబద్ధాలు



### పాలనపై చర్చకు సిద్ధం..

# తేదీ చెప్పండి...

## రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించిన కేటీఆర్

కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటన

తేదీ, సమయం ఖరారు చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేసిన కేటీఆర్

ప్రభుత్వ వైఫల్యాలను నిరూపించలేకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని వెల్లడి

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను బీఆర్ఎస్ వర్కింగ్

## శెహభాష్.. లోకేశ్: విద్యా శాఖ మంత్రిగా లోకేశ్ పనితీరుకు రాష్ట్రపతి ప్రశంసలు



- ఏపీ విద్యాశాఖ మంత్రి లోకేశ్‌పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు
- రాష్ట్రంలో విద్యా సంస్కరణలు కొనసాగించాలని సూచన

### ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' స్ఫూర్తితో

# 'స్వర్ణాంధ్ర-2047' నిర్మాణం

### ఉద్యోగాలు అడిగేవారు కాదు.. ఇచ్చేవారుగా యువత ఎదగాలి

అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవంలో పాల్గొన్న మంత్రి లోకేశ్

★రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం యువతకు గొప్ప ఆదర్శమని వెల్లడి



అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో చేపట్టిన 'వికసిత్ భారత్ 2047' స్ఫూర్తితో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'స్వర్ణాంధ్ర-2047' లక్ష్యం దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మిగతా 2 లో

## యాదగిరిగుట్టలో భూముల కేటాయింపు, తిరుమల విధానం స్టడీ చేయండి...

## సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

భూ యాజమాన్యపు హక్కులు యాదగిరిగుట్ట దేవస్థానంకే ఉండాలి

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి...

ఆలయ పరిధిలోవివిధ అభివృద్ధి పనుల కోసం భూ సేకరణ కోసం తక్షణమే నిధులు మంజూరు చేయాలి



హైదరాబాద్: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పరిధిలో వివిధ మఠాలకు భూముల కేటాయింపునకు సంబంధించి మిగతా 2 లో

## తమిళ రాజకీయాల్లో కీలక మలుపు..

## డీఎంకే మాజీ మిత్రులతో సీఎం విజయ్ భేటీ



తమిళనాడు: తమిళనాడు రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ తన ప్రభుత్వాన్ని పటిష్టం చేసుకునే దిశగా వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా, గతంలో డీఎంకే కూటమిలో కొనసాగిన భాగస్వామ్య పక్షాలను తనవైపు తిప్పుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కాంగ్రెస్, వీసీకే, ఎండీఎంకే, ఇండియన్



## వచ్చే ఎన్నికలు 'మావిగన్ వర్సెస్ అమరావతి'..

# చూసుకుందాం: జగన్

- తాము మావిగన్ కు కట్టుబడి ఉన్నామన్న జగన్
- మావిగన్ కు మద్దతు ఇచ్చేవారంతా వైసీపీకి ఓటు వేస్తారని వ్యాఖ్య
- ఎన్నికల మేనిఫెస్టోలో కూడా మావిగన్ ను చేరుస్తామని స్పష్టీకరణ

అమరావతి: ఏపీ రాజధాని అమరావతిని వైసీపీ అధినేత జగన్ మరోసారి తిరస్కరిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము మావిగన్ కే కట్టుబడి



## పాకిస్థాన్‌కు సింధు నది జీవనాధారం అన్న బిలావల్ భుట్టో

- సింధు జలాల వివాదం.. ఏకపక్ష చర్యలు వద్దంటూ భారత్‌కు పాక్ హెచ్చరిక
- ఏకపక్షంగా ఒప్పందాన్ని రద్దు చేయలేరన్న పాక్ ఉప ప్రధాని
- 2025 పహల్గామ్ దాడి తర్వాత ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్
- ఉగ్రవాదాన్ని ఆపితేనే ఒప్పందం పునరుద్ధరణ అని స్పష్టం చేసిన భారత్
- అంతర్జాతీయ చట్టాలకు ఇది పరీక్ష అని పాక్ నేతలు

## గూడూరులో దేశంలోనే అతిపెద్ద

# ఫర్నిచర్ పార్క్ రాబోతోంది

### 'పీ4' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రబాబు పిలుపు

- ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావాలన్నదే తమ సంకల్పమని వెల్లడి
- గూడురు ఫర్నిచర్ పార్క్ ద్వారా 10 వేల మందికి ఉపాధి లభిస్తుందన్న సీఎం



అమరావతి: "ఒకప్పుడు పెట్టుబడిదారులు రాష్ట్రం వదిలి పారిపోయారు. కానీ ఇప్పుడు మనపై ఉన్న నమ్మకంతో ఏపీని వెతుక్కుంటూ వస్తున్నారు" అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నెల్లూరు జిల్లా పున్నపువారిపాలెంలో జరిగిన ప్రజావేదిక సభలో పాల్గొన్న ఆయన, మిగతా 2 లో

### జగన్‌ను జైలులో పెట్టాలనుకుంటే


# నిమిషం చాలు...

. "వైఎస్ జగన్ అన్యాయంగా నన్ను జైలులో పెట్టాడు... నాకు చేతకాదా?, అనుభవం లేదా?... నా ఉద్దేశం అది కాదు... రాష్ట్రం ఇప్పటికే నష్టపోయింది

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనేదే నా లక్ష్యం

దేశంలో నంబర్ 1 రాష్ట్రంగా ఏపీ ఉండాలి

అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంచలన కామెంట్స్ చేశారు. వైఎస్ జగన్‌ను జైలులో పెట్టాలని అనుకుంటే, తనకు ఒక్క నిమిషం పని అని అన్నారు. చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లాలోని మిగతా 2 లో



# పాకిస్థాన్‌కు సింధు నది జీవనాధారం అన్న బిలావల్ భుట్టో

ఢిల్లీ: సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని పాకిస్థాన్ భారత్‌ను హెచ్చరించింది. ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి ఈ ఒప్పందం అత్యంత కీలకమని, దీనిని ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఇస్లామాబాద్‌లో నిర్వహించిన ఒక సదస్సులో పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) అధ్యక్షుడు బిలావల్ భుట్టో జర్దారీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. సింధు జలాల ఒప్పందం సక్రమంగా అమలు కాకపోతే, అంతర్జాతీయ వ్యవస్థల మనుగడే ప్రశ్నార్థకమవుతుందని వారు అభిప్రాయపడ్డారు. “సింధు జలాల ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం సాధ్యం కాదు. నీటిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదు” అని ఇషాక్ దార్ పేర్కొన్నారు. సింధు నది పాకిస్థాన్‌కు జీవనాధారమని అభివర్ణించిన బిలావల్ భుట్టో, తమ నీటి హక్కులకు భంగం కలిగిస్తే జాతీయ స్థాయిలో తీవ్ర నిరసనలు ఎదురవుతాయని హెచ్చరించారు. నదీ జలాలను ఆయుధాలుగా మలచుకోకుండా కట్టడి చేసేందుకు సరికొత్త అంతర్జాతీయ ఒప్పందం అవసరమని ఆయన ప్రతిపాదించారు. 2025 ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ దాడి వెనుక పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల హస్తం ఉందని భారత్ ఆరోపించగా, పాక్ ఆ వ్యాఖ్యలను ఖండించింది. అయితే, సీమాంతర ఉగ్రవాదాన్ని పూర్తిగా అరికట్టే వరకు ఈ ఒప్పందం పునరుద్ధరణ సాధ్యం కాదని భారత్ తన పట్టును స్పష్టం చేస్తోంది. 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం, ఇరు దేశాల మధ్య పలు యుద్ధాలు సంభవించినప్పటికీ నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ ఒప్పందం నిబంధనల ప్రకారం రావి, సట్లెజ్, బియాస్ నదులపై భారత్‌కు.. సింధు, జీలం, చీనాబ్ నదులపై పాకిస్థాన్‌కు సర్వ హక్కులు కల్పించారు.

### శెహభాష్.. లోకేశ్:విద్యా శాఖ మంత్రిగా

# లోకేశ్ పనితీరుకు రాష్ట్రపతి ప్రశంసలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రశంసలు కురిపించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు అద్భుతంగా ఉన్నాయని, వాటిని భవిష్యత్తులోనూ కొనసాగించాలని సూచించారు. అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవంలో పాల్గొన్న అనంతరం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కార్యక్రమం ముగిశాక, రాష్ట్రపతికి వీడ్కోలు పలికేందుకు మంత్రి లోకేశ్ హెలికాప్టర్ వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా లోకేశ్‌ను తన వద్దకు పిలిచిన రాష్ట్రపతి, విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి కేంద్రంగా సాగుతున్న ఈ సంస్కరణలు వారికి బంగారు భవిష్యత్తును అందిస్తాయని అన్నారు. అంతకుముందు స్నాతకోత్సవంలో మంత్రి లోకేశ్ చేసిన ప్రసంగం యువతలో స్ఫూర్తి నింపేలా సాగిందని రాష్ట్రపతి కొనియాడారు. పట్టభద్రులకు మంచి సందేశం ఇచ్చారని అభినందించారు. ఏపీ విద్యా విధానాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు లోకేశ్ కృషి చేస్తున్న విషయం తెలిసిందే.

# గూడూరులో దేశంలోనే అతిపెద్ద ఫర్నిచర్ పార్క్ రాబోతోంది: చంద్రబాబు

అమరావతి: “ఒకప్పుడు పెట్టుబడిదారులు రాష్ట్రం వదిలి పారిపోయారు. కానీ ఇప్పుడు మనపై ఉన్న నమ్మకంతో ఏపీని వెతుక్కుంటూ వస్తున్నారు” అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నెల్లూరు జిల్లా పున్నపువారిపాలెంలో జరిగిన ప్రజావేదిక సభలో పాల్గొన్న ఆయన, కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి రోడ్‌మ్యాప్‌ను ప్రజల ముందుంచారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సాగుతున్న ‘పీ4’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... దేశానికే ఆదర్శంగా నిలిచిన డ్వాక్రా సంఘాల తరహాలోనే, రాష్ట్రంలో ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. దేశానికి వచ్చే మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, పారిశ్రామిక అభివృద్ధిలో రాష్ట్రం టాప్‌లో దూసుకుపోతోందని చెప్పారు. ఇందులో భాగంగానే గూడూరులో దేశంలోనే అతిపెద్ద ‘మెగా ఫర్నిచర్ పార్క్’ రాబోతోందని, దీని ద్వారా దాదాపు 10 వేల మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చంద్రబాబు ప్రకటించారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధితో పాటు పేదలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించి, సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ అందిస్తామని హామీ ఇచ్చారు.

# శాంతి స్థాపనలో మోదీ పాత్ర అభినందనీయం

### ఇరాన్ అధ్యక్షుడి ప్రశంస

ఢిల్లీ: ప్రాంతీయ శాంతి, స్థిరత్వం, సహకారాన్ని పెంపొందించడంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న విశేష కృషిని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ ప్రశంసించారు. మంగళవారం ప్రధాని మోదీతో జరిపిన టెలిఫోన్ సంభాషణలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం ఈ చర్చల వివరాలను వెల్లడించింది. ఇటీవల భారత్ విజయవంతంగా నిర్వహించిన బ్రిక్స్ ఇంధన మంత్రుల సమావేశం పట్ల పెజెష్కియన్ సంతృప్తి వ్యక్తం చేశారు. బ్రిక్స్ వంటి బహుళపక్ష వేదికల ద్వారా ఇరు దేశాల మధ్య సహకారం మరింత విస్తరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక సంబంధాలను గుర్తుచేస్తూ.. రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, రవాణా, అంతర్జాతీయ వ్యవహారాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రాంతీయంగా చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ఉద్రిక్తతలను తగ్గించేందుకు కుదిరిన ఒప్పందాలకు ఇరాన్ కట్టుబడి ఉందని పెజెష్కియన్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. శాశ్వత శాంతి, భద్రతల స్థాపన కోసం ఇతర పక్షాలు కూడా బాధ్యతాయుతంగా నిబంధనలను అమలు చేయాలని ఆయన కోరారు. దురాక్రమణలను నిరోధించడంలో అంతర్జాతీయ సమాజం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ వేదికలపై అనేక అంశాల్లో ఇరు దేశాల అభిప్రాయాలు ఏకీభవించడం వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణకు, స్వేచ్ఛా నౌకాయాన పరిరక్షణకు దోహదపడే ఒప్పందాలను ప్రధాని మోదీ గతంలోనూ స్వాగతించిన విషయం తెలిసిందే. ఈ ప్రాంతంలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భారత్, ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉన్నత స్థాయి చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### 40 ఏళ్ల నిరీక్షణకు తెర..

# 1986 తర్వాత నాకౌట్‌లో మెక్సికో తొలి గెలుపు

ఢిల్లీ: నాలుగు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ, ఫిఫా ప్రపంచకప్ నాకౌట్ దశలో మెక్సికో చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఈక్వెడార్‌ను 2-0 తేడాతో ఓడించి రౌండ్ ఆఫ్ 16లో అడుగుపెట్టింది. మెక్సికో సిటీలోని ప్రఖ్యాత అజ్టెకా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు అద్భుతమైన ప్రదర్శనతో అభిమానులను ఉర్రూతలూగించింది. 1986 తర్వాత ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌లో మెక్సికోకు ఇదే తొలి విజయం కావడం విశేషం. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఉరుములతో కూడిన వర్షం కారణంగా గంట ఆలస్యమైనప్పటికీ, స్టేడియంలోని 80,000 మందికి పైగా అభిమానుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. ఆరంభం నుంచే మెక్సికో దూకుడుగా ఆడింది. ఆట 22వ నిమిషంలో రాబర్టో అల్వరాడో అందించిన పాస్‌ను సద్వినియోగం చేసుకున్న జూలియన్ క్విన్యోన్స్, అద్భుతమైన గోల్‌తో మెక్సికోకు ఆధిక్యాన్ని అందించాడు. ఈ టోర్నమెంట్‌లో అతనికి ఇది మూడో గోల్. మరో 9 నిమిషాల తర్వాత, 31వ నిమిషంలో స్టార్ ప్లేయర్ రౌల్ జిమెనెజ్ మరో గోల్ చేసి మెక్సికో ఆధిక్యాన్ని 2-0కు పెంచాడు. అంతర్జాతీయ కెరీర్‌లో ఇది అతనికి 47వ గోల్. తొలి అర్ధభాగంలోనే రెండు గోల్స్‌తో పటిష్ఠ స్థితిలో నిలిచిన మెక్సికో, రెండో అర్ధభాగంలో డిఫెన్స్‌పై దృష్టి సారించింది. ఈక్వెడార్ ఆటగాళ్లు గోల్ చేయడానికి చేసిన ప్రయత్నాలను సమర్థంగా అడ్డుకుంది. మరోవైపు మెక్సికో కెప్టెన్ సీజర్ మోంటెస్ కూడా గోల్ చేసే అవకాశాలను తృటిలో చేజార్చుకున్నాడు. ఆట చివరిలో అదనపు సమయంలో రిఫరీతో వాగ్వాదానికి దిగిన ఈక్వెడార్ డిఫెండర్ పియరో హిన్‌కాపీకి రెడ్ కార్డ్ చూపడంతో ఆ జట్టు 10 మంది ఆటగాళ్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ విజయంతో 1994 నుంచి వరుసగా ఏడు నాకౌట్ మ్యాచ్‌లలో ఓడిపోయిన పరంపరకు మెక్సికో ముగింపు పలికింది. 1986లో బల్గేరియాపై ఇదే అజ్టెకా స్టేడియంలో నాకౌట్ విజయం సాధించిన తర్వాత, మళ్లీ ఇన్నాళ్లకు మెక్సికో అదే ఘనతను పునరావృతం చేసింది. ఈ టోర్నీలో ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్‌లలో ఒక్క గోల్ కూడా ఇవ్వకుండా రికార్డు సృష్టించింది. 1990లో ఇటలీ తర్వాత ఈ ఘనత సాధించిన ఆతిథ్య జట్టుగా నిలిచింది. ఆదివారం అజ్టెకా స్టేడియంలో జరిగే రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో ఇంగ్లాండ్ లేదా డీఆర్ కాంగోతో మెక్సికో తలపడనుంది. ఈ చారిత్రక విజయంతో జట్టులో, అభిమానుల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయింది.

### రేవంత్, భట్టి విక్రమార్క ఒకే వేదికపై

# వేర్వేరు లెక్కలు చెప్పారు.. ఎవరి లెక్కలు నిజం?

హైదరాబాద్: శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పచ్చి అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో అన్నదాతల అసలు సమస్యలను ఈ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. ఒకే సభలో పక్కపక్కనే కూర్చున్న రేవంత్, భట్టి విక్రమార్క వేర్వేరు లెక్కలు చెప్పారని హరీశ్ ఎద్దేవా చేశారు. రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని భట్టి విక్రమార్క చెబితే... రేవంత్ రెడ్డి ఏకంగా రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారని... అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమో చెప్పాలని నిలదీశారు. 2027 మార్చి వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బడ్జెట్ కేటాయింపులే సుమారు రూ.82 వేల కోట్లు అయితే, 2026 జూన్ నాటికే లక్షన్నర కోట్లకు పైగా ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో షరతులు లేని రూ.2 లక్షల రుణమాఫీ అని ఓట్లు దండుకుని, తీరా అధికారంలోకి వచ్చాక కేవలం స్వల్పకాలిక రుణాలకే అది వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను నిలువునా ముంచడమేనన్నారు. ఇకనైనా ఫేక్ ప్రచారాలు ఆపి, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో అన్నదాతలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి చేసిన రైతు మోసాలపై అసెంబ్లీతో పాటు ఏ వేదికపైనైనా చర్చకు తాము సిద్ధమంటూ సవాల్ విసిరారు.

# ప్రధాని మోదీ ‘వికసిత్ భారత్’ స్ఫూర్తితో ‘స్వర్ణాంధ్ర-2047’ నిర్మాణం

విద్య, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్తుకు సంసిద్ధమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన స్పష్టం చేశారు. అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

రాష్ట్రపతి ముర్మ జీవితమే ఒక పాఠం

ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మతో వేదిక పంచుకోవడం గొప్ప భాగ్యమని లోకేశ్ అన్నారు. ఆమె జీవితం తరగతి గదుల్లో నేర్చుకోలేని ఒక గొప్ప పాఠమని అభివర్ణించారు. “ఒక చిన్న గిరిజన గ్రామంలో పుట్టి, ఎన్నో వ్యక్తిగత విషాదాలను ఎదుర్కొని, విశ్వాసం కోల్పోకుండా ముందుకు సాగారు. ఉపాధ్యాయురాలిగా, శాసనసభ్యురాలిగా, గవర్నర్‌గా పనిచేసి, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాష్ట్రపతిగా మన ముందున్నారు. ఆమె ప్రయాణం ప్రతి ఒక్కరికీ ఒక సత్యాన్ని బోధిస్తుంది. మన నేపథ్యం మన గమ్యాన్ని నిర్ధారించదు, మన ధైర్యమే మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఆమె జీవితం లక్షలాది మంది భారతీయ యువతకు నిరంతరం స్ఫూర్తినిస్తుంది” అని లోకేశ్ వివరించారు.

చారిత్రాత్మకం.. తొలి బ్యాచ్

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవంలో పాల్గొనడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని మంత్రి తెలిపారు. “ప్రతి స్నాతకోత్సవం ప్రత్యేకమైనదే అయినా, మొదటిది ఎప్పటికీ చారిత్రాత్మకం. చరిత్ర ఒక్కసారే లిఖించబడుతుంది. రాబోయే ఏళ్లలో వేలమంది ఇక్కడి నుంచి పట్టాలు అందుకుంటారు. కానీ, మొదటి బ్యాచ్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఆ వారసత్వం మీకే చెందుతుంది” అంటూ పట్టభద్రులకు, స్వర్ణ పతక విజేతలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగండి

మారుతున్న ప్రపంచంలో యువత ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా, అవకాశాలను సృష్టించే వారిగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. “కేవలం ఉద్యోగార్థులుగా ఉండకండి, ఉద్యోగ సృష్టికర్తలుగా మారండి. సంస్థలను, ఆవిష్కరణలను, పరిష్కారాలను నిర్మించండి. ఎప్పుడూ సౌకర్యవంతమైన మార్గాన్ని ఎంచుకునే వారికి విజయం దక్కదు. కఠినమైన, తక్కువ మంది ప్రయాణించే మార్గాన్నే ఎంచుకోండి. అవే అద్భుతమైన విజయాలకు దారితీస్తాయి. వైఫల్యాలను తట్టుకుని నిలబడే ధైర్యం, మళ్లీ పుంజుకునే సంకల్పం కలిగి ఉండాలి” అని ఆయన సూచించారు. స్నాతకోత్సవంతో విద్య ముగిసిపోదని, ఇది జీవితకాల అభ్యసనకు నాంది మాత్రమేనని గుర్తుచేశారు.

టెక్నాలజీ హబ్‌గా ఏపీ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్, మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నాలజీ రంగాలకు గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని లోకేశ్ తెలిపారు. సాంకేతికత, తయారీ, పరిశోధన, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో యువతకు అపారమైన అవకాశాలు రానున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. “ఈ ప్రాంగణం నుంచి వెళ్తున్న మీరు మీ విజ్ఞానాన్ని ఆత్మవిశ్వాసంతో, విలువలను వినయంతో, కలలను ధైర్యంతో ముందుకు తీసుకువెళ్లండి. మీ కుటుంబం, మీ విశ్వవిద్యాలయం, ఈ దేశం గర్వపడేలా గొప్ప వారసత్వాన్ని సృష్టించండి” అని లోకేశ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ శంకర్ ఆచార్య, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్ఏ కోరి తదితరులు పాల్గొన్నారు.

# మూడెకరాల రైతులకు శుభవార్త.. రైతు భరోసా నిధులు జమ

హైదరాబాద్: తెలంగాణలో వానాకాలం సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా పెట్టుబడి సాయం పంపిణీ రెండో రోజూ కొనసాగింది. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మూడెకరాల వరకు భూమి ఉన్న రైతులందరి బ్యాంకు ఖాతాల్లోకి బుధవారం నిధులను డీబీటీ విధానంలో నేరుగా జమ చేసింది. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా 10.68 లక్షల మంది రైతులకు రూ.1,590.02 కోట్ల పెట్టుబడి సాయం అందనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటి వరకు రైతు భరోసా కింద 54.96 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి మొత్తం రూ.4,072.04 కోట్ల నిధులను విజయవంతంగా బదిలీ చేసినట్లు తెలిపింది. వానాకాలం సాగు ప్రారంభమైన వేళ ఎరువులు, విత్తనాల కొనుగోలుకు ఈ సాయం ఉపయోగపడుతుండటంతో రైతులు సాగు పనులను వేగవంతం చేస్తున్నారు.

# బీచ్‌లను కూడా మద్యం కేంద్రాలుగా మారుస్తారా?: జగన్

అమరావతి: “కుటుంబాలు, చిన్నారులతో కలిసి ప్రశాంతంగా గడిపే బీచ్‌లను కూడా చంద్రబాబు ప్రభుత్వం వదలడం లేదు. బీచ్ షాక్స్ పేరుతో కొత్త మద్యం సంస్కృతికి తెరలేపుతోంది” అంటూ వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, కూటమి ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్ర సామాజిక వాతావరణాన్ని పూర్తిగా చెడగొట్టేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం విక్రయాలను ప్రోత్సహిస్తే, రేపు సామాన్య కుటుంబాలు బీచ్‌లకు ఎలా వెళ్తాయని కూటమి సర్కార్‌ను నిలదీశారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలను ఎవరైనా ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం, వేధింపులకు గురిచేయడం, చివరకు లాకప్ డెత్‌లకు పాల్పడటం వంటి దారుణాలు రాష్ట్రంలో జరుగుతున్నాయని జగన్ ఆరోపించారు. చంద్రబాబుకు అసలు మానవత్వం ఉందా? అని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు, విదేశీ పెట్టుబడులు తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పెట్టుబడులను ఆకర్షించే చేతగాని ఈ ప్రభుత్వం... కేవలం అవినీతి, దోపిడీ రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తోందని దుయ్యబట్టారు. “రాష్ట్రానికి కొత్తగా విదేశీ పెట్టుబడులు రావడం లేదు కానీ, ఇక్కడ దోచుకున్న సొమ్ము మాత్రం విదేశాలకు వెళ్తోంది” అంటూ జగన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### పాలనపై చర్చకు సిద్ధం.. తేదీ చెప్పండి

# రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వీకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రస్తుత పాలన, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని ఆయన ప్రకటించారు. ఈ చర్చకు సంబంధించిన తేదీ, సమయాన్ని ఖరారు చేయాలని ఆయన ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గడువులో సగం కాలం పూర్తయినా, చెప్పుకోవడానికి ఒక్క విజయం కూడా లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో వరి సాగు 2014-15 నాటికి ఉన్న 26 లక్షల హెక్టార్ల నుంచి, పాలన ముగిసే సమయానికి 59 లక్షల హెక్టార్లకు పెరిగిందని గుర్తు చేశారు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి గత ప్రభుత్వంపై నిందలు వేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. తాము అధికారం నుంచి దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పు రూ. 3.5 లక్షల కోట్లు మాత్రమేనని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రి 72 సార్లు ఢిల్లీ పర్యటనలు ఎందుకు చేశారని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ, ప్రెస్ క్లబ్ లేదా జూబ్లీహిల్స్ ప్యాలెస్.. వేదిక ఏదైనా చర్చకు తాను వస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ చర్చకు రేవంత్ రెడ్డి లేదా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వచ్చినా తనకు అభ్యంతరం లేదన్నారు. “ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో సహా నిరూపించడంలో నేను విఫలమైతే, రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటాను” అని కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు.


# తమిళ రాజకీయాల్లో కీలక మలుపు.. డీఎంకే మాజీ మిత్రులతో సీఎం విజయ్ భేటీ

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్, వీసీకే, ఎండీఎంకే, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) వంటి పార్టీలతో విజయ్ కీలక భేటీ నిర్వహించారు. ఎన్నికల అనంతరం తమకు మద్దతు ప్రకటించిన పార్టీలకు కృతజ్ఞతలు తెలిపేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు అధికారికంగా చెబుతున్నప్పటికీ, దీని వెనుక లోతైన రాజకీయ ప్రయోజనాలు ఉన్నట్లు తెలుస్తోంది. రానున్న ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పటిష్ఠమైన ‘లౌకిక కూటమి’ని నిర్మించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. 2026 ఏప్రిల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించినప్పటికీ, మ్యాజిక్ ఫిగర్‌కు స్వల్ప దూరంలో నిలిచింది. ఇతర పక్షాల అండతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విజయ్, ప్రస్తుతం తన అధికారాన్ని సుస్థిరం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు అన్నాడీఎంకే నుంచి వలసల పరంపర కొనసాగుతోంది. తాజాగా కరూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఎం.ఆర్. విజయభాస్కర్ తన పదవికి రాజీనామా చేసి టీవీకేకు మద్దతు ఇచ్చేందుకు సిద్ధపడటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుంచి అన్నాడీఎంకేను వీడిన ఆరో ఎమ్మెల్యే ఈయనే కావడం విశేషం. తాజా పరిణామంతో అసెంబ్లీలో ఆ పార్టీ బలం మరింత క్షీణించింది. రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలపై డీఎంకే అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీవీకే ప్రభుత్వం అస్థిరతతో కొట్టుమిట్టాడుతోందని, ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి అధికారాన్ని నిలబెట్టుకుంటోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అతి త్వరలోనే ముందస్తు ఎన్నికలు వస్తాయని జోస్యం చెప్పారు. అయితే, వ్యూహాత్మక పొత్తులు, ఉపఎన్నికల్లో విజయాల ద్వారా పూర్తిస్థాయి మెజారిటీని సాధించి, తమిళనాడు రాజకీయాలపై తనదైన ముద్ర వేయాలని విజయ్ పట్టుదలతో ముందుకు సాగుతున్నారు.

### వచ్చే ఎన్నికలు ‘మావిగన్ వర్సెస్ అమరావతి’..

# చూసుకుందాం: జగన్



అమరావతి: ఏపీ రాజధాని అమరావతిని వైసీపీ అధినేత జగన్ మరోసారి తిరస్కరిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము మావిగన్ కే కట్టుబడి ఉన్నామని... వచ్చే ఎన్నికలు మావిగన్ వర్సెస్ అమరావతి అని ఆయన అన్నారు. మావిగన్ ప్రతిపాదనకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. మావిగన్ కు మద్దతు ఇచ్చేవారంతా వైసీపీకి ఓటు వేస్తారని చెప్పారు. ఈ రెండు రాజధానుల్లో ప్రజల మద్దతు దేనికి ఎక్కువగా ఉందో వచ్చే ఎన్నికల్లో తేలిపోతుందని అన్నారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ‘జగన్ అమరావతికి వ్యతిరేకం’ అంటూ కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తాను అమరావతికి వ్యతిరేకం కాదని చెప్పారు. అమరావతి పేరుతో చంద్రబాబు సాగిస్తున్న స్కామ్‌లను, అవినీతిని మాత్రమే తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు. అవినీతి లేని రాజధాని కావాలనేదే తన ఆకాంక్ష అని, అందుకే ఈ మావిగన్ ప్రతిపాదనను తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఈ సరికొత్త ప్రతిపాదనకు మద్దతు ఇచ్చేవారంతా వైసీపీకే ఓటు వేస్తారని, వచ్చే ఎన్నికల మేనిఫెస్టోలో కూడా మావిగన్ ను చేరుస్తామని స్పష్టం చేశారు.

### జగన్‌ను జైలులో పెట్టాలనుకుంటే

# నిమిషం చాలు... చంద్రబాబు

అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంచలన కామెంట్స్ చేశారు. వైఎస్ జగన్‌ను జైలులో పెట్టాలని అనుకుంటే, తనకు ఒక్క నిమిషం పని అని అన్నారు. చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లాలోని చిల్లకూరు మండలం పున్నపువారిపాలెం గ్రామంలో నిర్వహించిన పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా 62.20 లక్షల మంది లబ్ధిదారులకు రూ.2,712 కోట్ల మేర భరోసా పెన్షన్లను చెల్లిస్తుందని తెలిపారు. ఎన్నికల్లో పెన్షన్ పెంచి చెల్లిస్తామని మాట ఇచ్చామని, ఆ మాట నిలబెట్టుకున్నామని చెప్పారు. ఇప్పటి వరకు రూ. 68,598 కోట్ల మేర లబ్ధిదారులకు భరోసా పెన్షన్లను పంపిణీ చేశాం. అర్హులందరికీ పెన్షన్లు అందజేస్తామని తెలిపారు. “వైఎస్ జగన్ అన్యాయంగా నన్ను జైలులో పెట్టాడు... నేను అతడిని జైలులో పెట్టాలంటే ఒక్క నిమిషం పని... నాకు చేతకాదా?, అనుభవం లేదా?... నా ఉద్దేశం అది కాదు... రాష్ట్రం ఇప్పటికే నష్టపోయింది, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనేదే నా లక్ష్యం. దేశంలో నంబర్ 1 రాష్ట్రంగా ఏపీ ఉండాలి. ప్రపంచంలోనే నంబర్ 1 జాతిగా తెలుగు జాతి ఉండాలనేదే నా ధ్యేయం” అని చంద్రబాబు పేర్కొన్నారు. గత పాలకులు నెల్లూరు జిల్లాను అశాస్త్రీయంగా విభజించారని సీఎం చంద్రబాబు నాయుడు విమర్శలు గుప్పించారు. గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలుపుతామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చామని... ఆ హామీని నెరవేర్చామని తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని రాపూరు, కలవాయిపురం, సైదాపురం మండలాలను కూడా నెల్లూరు జిల్లాలో కలిపామని చెప్పారు. విజయవాడలో సాయికృష్ణను అరెస్ట్ చేసిన తర్వాత మిస్ అయ్యారని... ఈ విషయం తన దృష్టికి రావడంతోని వెంటనే సిట్ ఏర్పాటు చేశానని తెలిపారు. పోలీసులకు కూడా టెన్షన్స్ ఉంటాయని అన్నారు. రౌడీలు పోలీసులను ఛాలెంజ్ చేస్తే... పోలీసులకు కూడా రోషం వస్తుందని, వాళ్లు మనుషులేనని అన్నారు. తాను సిట్ వేసి దర్యాప్తు జరిపించాలని చూస్తే... కుల ముద్ర వేసి వివాదం సృష్టించాలని చూశారని వైసీపీపై మండిపడ్డారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రకరకాల పోస్టులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ కూతుళ్ల మీద కూడా అసభ్యకరమైన పోస్టులు చేశారని... వారిని మానసిక క్షోభకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. వారు ఏం తప్పు చేశారని చంద్రబాబు ప్రశ్నించారు. ఇలాంటి పనులు చేసేవాళ్లు మనుషులేనా? అని మండిపడ్డారు. తాను తన జీవితంలో ఎప్పుడూ బాధపడలేదని చంద్రబాబు చెప్పారు. అయితే తన భార్యను అసెంబ్లీ సాక్షిగా దూషిస్తే... ఉక్కు మనిషినైనా తాను కూడా కుంగిపోయానని చెప్పారు. ఫస్ట్ టైమ్ తన జీవితంలో బాధపడ్డానని తెలిపారు. ఇది కుటుంబంపై ఉండే గౌరమని తెలిపారు. ఆడబిడ్డలపై సోషల్ మీడియాలో అసభ్యకరమైరన పోస్టులు చేస్తూ సైకోలు పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్ళు అసలు మనుషులేనా? అని సీఎం చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు.

# యాదగిరిగుట్టలో భూముల కేటాయింపు, తిరుమల విధానం స్టడీ చేయండి... సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

హైదరాబాద్: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పరిధిలో వివిధ మఠాలకు భూముల కేటాయింపునకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పరిధిలో వివిధ మఠాలకు భూముల కేటాయించడానికి సంబంధించి స్పష్టమైన విధానం రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రధానంగా భూ యాజమాన్యపు హక్కులు యాదగిరిగుట్ట దేవస్థానంకే ఉండాలని చెప్పారు. ఆలయం పరిధిలో భూముల కేటాయింపు విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుసరిస్తున్న విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. యాదగిరిగుట్టలో హరే రామ హరే కృష్ణ (చారిటబుల్) ఫౌండేషన్ కోసం మార్కెట్ ధర ప్రకారం భూమిని కేటాయించాలని సూచించారు. గుట్టపైన అతిథి గృహాల నిర్మాణం కోసం ముందుకు వచ్చే వారి జాబితా రూపొందించాలని, అతిథి గృహాల నిర్మాణాల్లోనూ టీటీడీ అనుసరిస్తున్న విధానాన్ని ఇక్కడ అనుసరించాలని... దశల వారిగా అనుమతులు మంజూరు చేయాలని చెప్పారు. కుల సంఘాలకు స్థలం కేటాయింపుపైన కూడా స్పష్టమైన నిబంధనలతో కూడిన విధానం రూపొందించాలని అన్నారు. ఆలయ పరిధిలోవివిధ అభివృద్ధి పనుల కోసం భూ సేకరణ కోసం తక్షణమే నిధులు మంజూరు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయం నిర్మాణానికి సంబంధించి ఇంజనీర్ల కమిటీ ఇచ్చిన నివేదికను సమగ్రంగా అధ్యయనంచేసి వారంలో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో టూరిజం సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి...

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో రాష్ట్రంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌డీఎఫ్‌సీ సమకూర్చిన రెండు ఆంబులెన్స్‌లకు సీఎం రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. భూపాలపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఎంఆర్ఐ స్కానర్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. మహిళా స్వయం సహాయక సంఘాల నుంచి రుణాల చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయని... అందుకే మహిళా సంఘాలకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని చెప్పారు. స్వయం సహాయక సంఘాలతో లాజిస్టిక్ పార్కులు, గోడౌన్లు, రైస్ మిల్లులు ఏర్పాటు చేస్తున్నామని... అందుకోసం పెద్ద ఎత్తున రుణాలివ్వాలని కోరారు.

### టీఆర్ఎస్...టైటిల్ వార్... కవిత పార్టీకి షాక్...

### కవిత పార్టీ పేరుపై అభ్యంతరాల వెల్లువ..

# ఈసీకి 700 ఫిర్యాదులు




హైదరాబాద్: కల్వకుంట్ల కవిత స్థాపించిన నూతన రాజకీయ పార్టీ పేరుపై సందిగ్ధత కొనసాగుతోంది. ఆమె ప్రతిపాదించిన ‘తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)’ పేరుపై కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) దాదాపు 600 నుంచి 700 వరకు అభ్యంతరాలు అందాయి. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ అభ్యంతరాలను ప్రధానంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు వ్యక్తం చేశారు. గతంలో ‘తెలంగాణ రాష్ట్ర సమితి’గా ఉన్న తమ పార్టీ పేరును ఇది పోలి ఉండటం వల్ల ప్రజల్లో గందరగోళం తలెత్తే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు అభ్యంతరాలపై కవిత పార్టీ ప్రతినిధులు ఈసీకి వివరణ ఇచ్చారని, మిగిలిన వాటికి కూడా సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. తెలంగాణ ఉద్యమంలో ‘టీఆర్ఎస్’ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. 2026 ఏప్రిల్ నెలాఖరులో కవిత తన నూతన పార్టీని ప్రకటించిన సమయంలో, ఈ పేరుపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. అనంతరం, ఈసీఐ అభ్యంతరాల స్వీకరణకు 30 రోజుల గడువు ఇచ్చింది. జూన్ నెలలో బీఆర్ఎస్ పార్టీ అధికారికంగా అభ్యంతరం వ్యక్తం చేయడంతో పాటు, సోలాపూర్‌కు చెందిన మరో సంస్థ కూడా ఇదే తరహా పేరు కోసం దరఖాస్తు చేసుకోవడంతో ఈ ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారింది. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం అందిన అన్ని అభ్యంతరాలను, వాటికి లభించిన వివరణలను క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. రాజకీయ పార్టీల పేర్లు, గుర్తుల నిబంధనలకు అనుగుణంగా, ఓటర్లలో ఎలాంటి అయోమయం లేకుండా చూసేందుకు సమీక్ష నిర్వహించిన తర్వాతే ఈసీ తన తుది నిర్ణయాన్ని ప్రకటించనుంది.

# నేరం చేస్తే శిక్ష పడుతుందని నిందితుల్లో భయం కలగాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,(లోకల్ గైడ్ న్యూస్):నేరం చేస్తే కోర్టులో శిక్ష పడుతుందని భయాన్ని నిందితులను కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో నిందితులు పాల్పడిన నేరాలను కోర్టు నిరూపించి నేరస్థులకు శిక్ష పడటంలో కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో పాటు దర్యాప్తు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని



వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందిస్తూ మంగళవారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన ప్రశంస పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గత ఏడాది జూలై నుండి నేటి వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 41 కేసుల్లో నిందితులు పాల్పడిన నేరాలకు కోర్టులో శిక్షలు విధించడం జరిగింది. ఇందులో ప్రధానం చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన జంట హత్యల కేసులో నిందితుడికి కోర్టు ఉరిశిక్ష విధించడం జరిగింది. వీటితో పాటు యావజ్జీవ కారాగార శిక్షలతో పాటు 20 ఏళ్ల కఠిన శిక్షలు కూడా విధించడం జరిగిందని, ఇన్ని కేసుల్లో నిందితులకు శిక్షలు పడటంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కృషి అభినందనీయమని, దీనితో నేరాలు నిరూపించపబడి నిందితులకు శిక్షలు పడటంలో వృద్ధి శాతమ ఏడు శాతానికి పెరిగిందని. ఇటీవల నిర్వహించిన లోక్ అదాలత్‌లోను అధికారులు అత్యధిక కేసులను పరిష్కరించారని, ఇదే రీతిలో రాబోవు రోజుల్లో మరిన్ని కేసుల్లో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని, కేసులను నమోదు , దర్యాప్తు చేయడం మాత్రమే కాదు నిందితులకు శిక్ష పడ్డప్పుడే పోలీసులకు గుర్తింపు వుంటుందని. శిక్ష పడినప్పుడే నేరాల తగ్గే అవకాశం వుంటుందని. ప్రధానంగా కేసులు తుది దశ వరకు వచ్చేవరకు, నిందితులకు శిక్షలు ఖరారు అయ్యేందుకు పోలీసులు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో పనిచేయాలని సిపి తెలిపారు. అనంతరం సిపి చేతుల మీదుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రశంస పత్రాలను అందజేసారు.ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ప్రాసిక్యూషన్ జాయింట్ డైరక్టర్ రాము, ఏసిపిలు దేవిడ్‌రాజు, సతీష్‌బాబు, సదయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శ్రీనివాస్, సంతోషి, రవి కిరణ్, హరిచంద్ర ప్రసాద్, బృందా దేవి, దుర్గాబాయి, రాజమల్లారెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవీందర్ రావు, కిరణ్ కుమార్, నీజర, ఇన్‌స్పెక్టర్లు సంజీవ్ రావు, మల్లయ్యతో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# టౌన్ ఏసీపీ కార్యాలయం ఖమ్మం...



లోకల్ గైడ్. ఖమ్మంచోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్ ...రిమాండ్ కు తరలింపు32 లక్షల విలువ చేసే 32 తులాల బంగారు ఆభరణాలు రికవరీమీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన టౌన్ ఏసీపీ రమణమూర్తి, సీసీఎస్ ఏసీపీ సర్వర్‌గత కొన్ని నెలలుగా రాత్రి పూట తాళం వేసిన ఇళ్ళను లక్ష్యంగా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. మంగళవారం సాయంత్రం నగరంలోని కిన్నెర హోటల్ ఎదురుగా వున్న పెట్రోల్ బంక్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న ఖమ్మం టూ టౌన్, సిసిఎస్ పోలీసులకు అనుమానస్పదంగా కనిపించిన ఆత్కూరు గ్రామం, మధిర మండలం, ఖమ్మం జిల్లా సెన్ట్రింగ్ వర్కర్ అయిన నిందితుడు కంబంపాటి ఏసోబు ఏ కందుల సురేష్ రెడ్డి, 45సం ను అదుపులోకి తీసుకొని విచారించగా గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్టాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్ళల్లో దొంగతనాలు చేసి, పలుసార్లు జైలు శిక్షలు అనుభవించాడని ,ఇతనిపై గతంలో 22 దొంగతనాల కేసులలో నిందితుడు గా ఉన్నట్లు తెలిపారు.నిందితుడు నుండి 32 లక్షల విలువ చేసే 32 తులాల బంగారు ఆభరణాలు, 40 వేల రూపాయల విలువ చేసే వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకునట్లు తెలిపారు. గత సంవత్సరం నుండి వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో చేసిన దొంగతనాల వివరాల ప్రకారం...1) ఖమ్మం 2వ టౌన్-4 2)ఖానాపురం హవేలీ -3 3) వేంసూరు-1,4) ఎవీ బంజర -1, 5)చిల్లకల్లు -1, 6)తిరువూరు -1 ల్లో దొంగతనాలు చేసాడని ఏసీపీ తెలిపారు.సమావేశంలో ఇన్స్పెక్టర్లు, కరుణాకర్, బాలకృష్ణ, భానుప్రకాష్, ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పకడ్బందీగా పారదర్శంగా నిర్వహించాలి..

అదిలాబాద్ జిల్లా కలెక్టర్



అదిలాబాద్ జిల్లా జూలై 1 (లోకల్ గైడ్)ఎస్. ఐ.ఆర్. ప్రక్రియ పకడ్బందిగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. బుధవారం భోరాజ్ మండలం పెండల్ వాడ గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ) ప్రక్రియను ఆయన క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఓటర్ల నమోదు, సవరణల ప్రక్రియ వివరాలను, బిఎల్ఓ లను అడిగి, రికార్డులను తనిఖీ చేశారు.అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియ సాగాలని స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు) ఇంటింటికీ తిరిగి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించాలని, అలాగే జాబితాలో మార్పులు, చేర్పులు, తప్పుల సవరణలను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో సిబ్బందికి ఎదురవుతున్న సమస్యలను, ఓటర్ల నమోదు పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ క్షేత్ర స్థాయి పరిశీలన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, తహసీల్దార్ బాబుసింగ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, గ్రామ సర్పంచ్ లాస్మన్న, వివిధ బూత్‌ల సూపర్ వైజర్లు, బిఎల్ఓలు, గ్రామ రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెండల్‌వాడలో నూతన మీసేవ కేంద్రాన్ని ప్రారంభించ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

హనుమాన్ ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు



అదిలాబాద్ జిల్లా జూన్ 1 (లోకల్ గైడ్)మీసేవ కేంద్రం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. భోరాజ్ మండలం పెండల్‌వాడ గ్రామంలో బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత మెరుగ్గా, వేగంగా అందాలనే ఉద్దేశంతోనే ఈ నూతన మీసేవ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. వివిధ రకాల ప్రభుత్వ ధృవీకరణ పత్రాలు, సంక్షేమ పథకాల దరఖాస్తుల కోసం గ్రామస్తులు దూర ప్రాంతాలకు వెళ్లే పనిలేకుండా, ఈ కేంద్రం ద్వారా స్థానికంగానే సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. కేంద్ర నిర్వాహకులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. గ్రామంలోనే ఈ సేవలు అందుబాటులోకి రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్ గ్రామంలోని హనుమాన్ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రూ, తహసీల్దార్ బాబు సింగ్, మీసేవ పర్యవేక్షకురాలు నలంద ప్రియా, ఈడీఎం రవి, కేంద్ర నిర్వాహకురాలు గుమ్మడి ఆయేషా, సర్పంచ్ లాస్మన్న, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గం. జమలాపురం వెంకటేశ్వర్ల



లోకల్ గైడ్. మధిర. స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జమలాపురం వెంకటేశ్వర్ల స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు

# ఆర్ అండ్ బి ఎస్ఈ గా బాధ్యతలు స్వీకరించిన సురేష్ బాబు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ: రహదారులు, భవనముల శాఖ హనుమకొండ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ గా పి. సురేష్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం హనుమకొండ జిల్లా రహదారులు మరియు భవనంల అధికారిగా కొనసాగుతున్న సురేష్ బాబు ఎస్ఈ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని హనుమకొండ వరంగల్ మహబూబాబాద్ జిల్లాల్లోని ప్రజా ప్రతినిధులు , ఉన్నతాధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకొని రహదారులు, భవనముల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# రెడ్డి కాలనీలోని వికాస్ మాస్టర్ జీ పాఠశాలలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు.

ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్.





హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై01(లోకల్ గైడ్ న్యూస్):డాక్టర్ లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూజాతీయ వైద్యుల దినోత్సవం అనేది వైద్య సమాజం మానవాళికి అందిస్తున్న నిరంతర ఆరోగ్య సేవలకు కృతజ్ఞతలు తెలియజేసే ఒక పవిత్రమైన రోజుఒక దేశం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలంటే ప్రజల ఆరోగ్యం అత్యంత ముఖ్యం.ఆసుపత్రులలో రోగుల బాధలను నివారిస్తూ, చికిత్స అందిచడమే మా లక్ష్యం. సమాజాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో వైద్యుల కీలకమైన పాత్రవైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదే, ప్రాణాలు పణంగా పెట్టి రోగులకు సేవలు చేయటం మా బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో వికాస్ మాస్టర్ జీ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్, టీచర్స్, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి చేరికల జోరు! - ఆరేకోడు నుంచి అధికార పార్టీలోకి బీఆర్ఎస్, సీపీఎం ముఖ్య నేతలు

కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి క్యాంపు ఇన్‌చార్జి దయాకర్ రెడ్డి



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. బుధవారం ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోట వీరభద్రం ఆధ్వర్యంలో ఆరేకోడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్, సీపీఎం పార్టీల ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీపీఎం ముఖ్య నేత పేరెల్లి మధు, బీఆర్ఎస్ ముఖ్య నేత ఎనిగండ్ల రాంబాబు తమ అనుచరులతో కలిసి అధికార పార్టీ బాట పట్టారు.తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా రంజక పాలన, నియోజకవర్గంలో జరుగుతున్న విస్తృత అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు పెరుగుతున్నాయని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలివేరు బాబు, గునిగంటి రమేష్, ఉప్పుగండ్ల ప్రసాద్, గునిగంటి సురేష్, కుసుమ రాజ, అరేంపుల రామారావు, మహిళా నాయకురాళ్లు గన్నోజు గోవిందమ్మ, అరేంపుల సునీత తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే వరకు పోరాటం ఆగదు



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూలై 01(లోకల్ గైడ్ న్యూస్):అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వరకు పోరాటం ఆగదని సిపిఐ ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శులు ఎండి బాష్మియా పెద్దారపు రమేష్ సిపిఎం జిల్లా నాయకుడు సింగారపు బాబు హెచ్చరించారు. బుధవారం రోజున వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను రక్షించి గుడిసె వాసులకు పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఏకశిలా పార్కు నుంచి వరంగల్ కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న క్రయవిక్రయాలు జరుపుతున్న పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం పేదలు నిలువ నీడ కోసం 40,50,60 గజాలలో గుడిసెలు వేసుకుంటే మాత్రం కేసులు పెట్టి నిర్బంధాలను ప్రయోగించి గుడిసెలను తొలగించి నిరాశ్రయులు చేస్తున్నారని ఎంతవరకు సమంజసమని అన్నారు. గత ప్రభుత్వం స్వరాష్ట్రం ఏర్పడితే పేదలందరికీ కూడు గూడు నీడ ఏర్పడుతుందని ఆశలు కల్పించి అమలు చేయడం లేదని ఆ ప్రభుత్వాన్ని ఓడించి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే గత ప్రభుత్వం వలె ఈ ప్రభుత్వం కూడా పేదలపై జులుం ప్రదర్శిస్తుందని ఇది అన్యాయం అన్నారు. ఇప్పటికైనా పేదలు వేసుకున్న గుడిసెలకు రక్షణ కల్పించి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా డిఆర్ఓ విజయలక్ష్మి ద్వారా కలెక్టర్కు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ(యు), న్యూడెమోక్రసీ, లిబరేషన్ రాష్ట్ర జిల్లా నాయకులు చింతమల్ల రంగయ్య, మాలోత్ సాగర్, గంగుల దయాకర్, అక్కనపెల్లి యాదగిరి, రాచర్ల బాలరాజు,నర్ర ప్రతాప్, కన్నం వెంకన్న, ముక్కెర రామస్వామి, దండు లక్ష్మణ్, కనకం సంధ్య ,సాంబమూర్తి ,నలిగంటి రత్నమాల, ఆరూరి కుమార్, గణిపాక ఓదేలు, నరసయ్య తదితరుల తో పాటు వందలాది మంది పేదలు పాల్గొన్నారు.

# సిద్దిపేట సురక్ష నేత్రకు ప్రజల విశేష ఆదరణ:సీపీ రష్మి పెరుమాళ్

100 రోజుల్లో 1000కి పైగా సీసీటీవీలు.. ఒకే రోజులో 270 కెమెరాల ప్రారంభం



లోకల్ గైడ్ సిద్దిపేట జూలై 1: జిల్లాలో అమలు చేస్తున్న 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని, ప్రాజెక్ట్ ప్రారంభించిన కేవలం 100 రోజుల్లోనే జిల్లా వ్యాప్తంగా 1000కు పైగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మి పెరుమాళ్, ఐపీఎస్ తెలిపారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా ఒకే రోజు 270 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం రావురుకుల గ్రామంలో ఏర్పాటు చేసిన 27 సీసీటీవీ కెమెరాలు, దుబ్బాక మండలం పోతారం గ్రామంలో ఏర్పాటు చేసిన 32 సీసీటీవీ కెమెరాలను సీపీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ, సీసీటీవీ కెమెరాలు నేరాల నివారణతో పాటు జరిగిన నేరాలను త్వరగా ఛేదించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రజల భద్రత కోసం 24 గంటలు నిఘా వ్యవస్థగా పనిచేస్తూ గ్రామాలను మరింత సురక్షితంగా ఉంచుతాయని పేర్కొన్నారు.పెరుగుతున్న బంగారం ధరల నేపథ్యంలో దొంగతనాల అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న కేటుగాళ్లను నమ్మవద్దని, అపరిచిత లింకులను క్లిక్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ రవీందర్, సిద్దిపేట రూరల్ సీఐ విద్యాసాగర్, సీఐ వాసుదేవరావు, ఎస్ఐలు నవత, కీర్తిరాజు, ఇతర పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# సింగరేణి మండల అభివృద్దే మంత్రి రఘురామ రెడ్డి లక్ష్యం... జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 1 : సింగరేణి మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యం గా అన్నివేళలా ఎంపీ రఘురామ రెడ్డి కృషి చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు అన్నారు. ఉసిరికాయల పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఆలియా తండా లో మంచినీటి ఎద్దడి ఉన్నదని గ్రామ సర్పంచ్ వరలక్ష్మిరాజు కోరడం తో మంత్రి రఘురామ రెడ్డి హ్యాండ్ బోరు మంజూరు చేయడం జరిగింది . బుధవారం నాడు గ్రామ సర్పంచ్ వరలక్ష్మిరాజు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు మాట్లాడుతూ...ఇప్పటికే మండలంలో అనేక గ్రామాలలో అభివృద్ధికి ఎన్నో నిధులు ఇచ్చిన ఎంపీ రఘురామ రెడ్డి రానున్న రోజుల్లో మరిన్ని నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గూగులోతు సంతోష్ నాయక్, పొంగులేటి యూత్ లీడర్ జర్పుల ధోని నాయక్ , ఉసిరికాయలపల్లి సర్పంచ్ వరలక్ష్మి రాజు , మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, ఉప సర్పంచ్ పొడుగు విజయ సత్యనారాయణ , పదో వార్డు నెంబరు ధరావత్ రమేష్ నాయక్ , తొమ్మిదో వార్డు ఇస్లావత్ హనుమాన్ నాయక్, జరపల ధోని నాయక్ , లకావత్ రాజేష్ , ధారావత్ కార్తీక్, ధరావత్ మాన్సింగ్నేగ్, ధారావత్ సక్రు , ధారావత్ రాంజీ , బానోత్ రాంజీ , ఇస్లావత్ వీరు నాయక్ , ఉడుగుల వెంకటేశ్వర్లు , బోడ సెట్ రామ్ , రెడ్డబోయిన జగ్గయ్య , గుంపిటి నాగేశ్వరరావు , లౌడియా కోటేశ్వరరావు , గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు

# పంటల మార్పిడి పై ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదర్శం

తన సొంత పొలంలో మూడు ఎకరాల లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన ఎమ్మెల్యే

రైతును రాజు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 1 (లోకల్ గైడ్ తెలంగాణ )ఆయిల్ ఫామ్ తోటల పెంపకం తో అధిక లాభాలు పెద్దపల్లి జిల్లాలో యూరియా కొరత లేకుండా 25 వేల మెట్రిక్ టన్నుల నిల్వలుప్రభుత్వ విప్ విజయ రమణారావు పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామంలో గల తన సొంత పొలం 3 ఎకరాలలో ఎమ్మెల్యే విజయ రమణారావు ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి శ్రీకారం చుట్టారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మూడు ఎకరాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పంటల మార్పిడి గురించి రైతంగానికి సూచించడమే కాకుండా తానే స్వయంగా ఆయిల్ ఫామ్ తోటలను పెట్టి ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా అత్యధికంగా సాగు చేసే నియోజకవర్గం పెద్దపల్లి నియోజకవర్గం



అని ఆయన అన్నారు. 2.47 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోలు చేసి రాష్ట్రంలోనే రికార్డు సృష్టించిన నియోజకవర్గంగా పెద్దపెల్లి నిలిచిందన్నారు. మార్క్ఫెడ్ ద్వారా రాష్ట్రంలో ఒక పెద్దపల్లి నియోజకవర్గంలో 31 వేల మెట్రిక్ టన్నుల మక్కలు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు యూరియా కొరత లేకుండా ఇప్పటికే 25 వేల మెట్రిక్ టన్నుల యూరియాను నిల్వలు చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా అవసరమైతే యూరియాను తెప్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మాటల్లోనే తప్ప చేతల్లో మాత్రం రైతులకు ఎలాంటి ఉపయోగపడటం లేదన్నారు. వడ్లు, మక్కల కొనుగోలులో రాష్ట్రానికి ఎలాంటి చేయూత అందించడం లేదని అన్నారు. అయోధ్య నిర్మాణంలో జరిగిన బాగోతం బిజెపి కి చరిత్రలో మాయని మచ్చగా నిలుస్తోందన్నారు. దేశ ప్రజలు ఈ విషయంలో ముక్కున వేలేసుకుంటున్నారని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఒంటరి మహిళలకు పూర్తి సబ్సిడీతో ఆయిల్ ఫామ్ మొక్కలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు,అగ్రికల్చర్ జిల్లా అధికారులు, ఎం ర్ ఓ,ఆయిల్ ఫార్మ్ సిబ్బంది కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు సర్పంచ్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపడుతున్న బండి రమేష్



లోకల్ గైడ్. ఖమ్మం. పరుచూరి మురళీకృష్ణ సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ మువ్వాహైదరాబాద్తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపడుతున్న బండి రమేష్ అలాగే పరుచూరి మురళీకృష్ణ చైర్మన్ గౌ.శ్రీ మువ్వా విజయబాబు గారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారి పదవీకాలంలో విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర అభివృద్ధికి మరో కీలక అడుగు

--- ఐటీ టవర్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 1 :వనపర్తి జిల్లాను సాంకేతిక రంగంలో ముందంజలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక తో ముందుకు సాగుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుదవారం వనపర్తి జిల్లా కేంద్రంలో రూ.22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆధునిక ఇంటిగ్రేటెడ్ టవర్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి పట్టణాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.వనపర్తి జిల్లాను సాంకేతిక రంగంలో ముందంజలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. ఈ ఐటీ టవర్ నిర్మాణం ద్వారా జిల్లా యువతకు స్థానికంగానే ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు.ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, యువత తమ స్వస్థలంలోనే ఉద్యోగాలు పొందే అవకాశం కలుగుతుందన్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలు, స్టార్టప్ సంస్థలు వనపర్తికి రావడానికి ఈ టవర్ కీలక వేదికగా మారనుందని?ఆయన చెప్పారు అత్యాధునిక సదుపాయాలతో నిర్మించబడనున్న ఈ ఐటీ టవర్ ద్వారా డిజిటల్ సేవలు మరింత విస్తరించడంతో పాటు కొత్త పెట్టుబడులు జిల్లాకు ఆకర్షితమవుతాయన్నారు . భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని వనపర్తిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తాను కట్టుబడి ఉన్నానని ఆయన తెలిపారు. ఐటి టవర్ నిర్మాణానికి 22 కోట్ల లను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మాత్రి శ్రీధర్ బాబులకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కదిరే రాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బ్రహ్మాచారి, బి కృష్ణ, దేవన్న నాయుడు, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్లు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం.. ఆగస్టు 31 వరకు అవకాశం

500 మంది ఎస్సీ విద్యార్థులకు విదేశీ విద్యకు రూ.20 లక్షల ప్రభుత్వ(స్కాలర్‌షిప్)సాయం




లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 1: 2026--27 విద్యా సంవత్సరానికి అంబేడ్కర్ ఓవర్‌సీస్ విద్యా నిధి (స్కాలర్‌షిప్) పథకం కింద అర్హులైన ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి (ఎఫ్‌ఏసీ) ఎం.డి. హమీద్ తెలిపారు.తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జూలై 1 నుంచి ఆగస్టు 31, 2026 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. అర్హులైన ఎస్సీ విద్యార్థులు ఈ-పాస్ (పూూూ) వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.ఎస్సీ సంక్షేమ శాఖ కమిషనర్ విజయేంద్ర బోయి విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 500 మంది ఎస్సీ విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు ప్రభుత్వం రూ.20 లక్షల వరకు స్కాలర్‌షిప్‌ను రెండు విడతల్లో అందజేస్తుంది. ఈ పథకానికి సంబంధించిన అర్హతలు, ఎంపిక విధానం, అవసరమైన ధ్రువపత్రాలు తదితర పూర్తి వివరాలు ఈ-పాస్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.సిద్దిపేట జిల్లాతో పాటు రాష్ట్రంలోని అర్హులైన పేద ఎస్సీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని అధికారులు కోరారు. మరిన్ని వివరాల కోసం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చని తెలిపారు.

## మార్కెట్ కు వచ్చే రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి.

--- మార్కెట్ జనరల్ బాడి సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారట?డ్డి.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 1:వనపర్తి వ్యవసాయ మార్కెట్ కు వచ్చే రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చూసుకోవాలని ఎమ్మెల్యే తూడి మేఘారట?డ్డి ఆదేశించారు. బుదవారం వనపర్తి మార్కెట్ యార్డులో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు. మార్కెట్ యార్డు అభివృద్ధి, రైతులకు అందిస్తున్న సేవలు, మార్కెట్‌లో జరుగుతున్న ఆర్థిక లావాదేవీల నిర్వహణ తదితర అంశాలపై ఆయన చర్చించారు. మార్కెట్ వ్యవస్థ పారదర్శకంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు . మార్కెట్ ఆదాయం, వ్యయాల వివరాలు, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై సభ్యులతో కలిసి ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ యార్డులను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ అధ్యక్షులు, డైరెక్టర్లకు ఎమ్మెల్యే గారు శాలువాలతో సన్మానించ అభినందించారు .ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, డైరెక్టర్లు కృష్ణయ్య, గోపాల్ నాయక్, సురేష్, ఓమేష్, లతీఫ్, శారద, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటుడు కీర్తిశేషులు డా. ప్రభాకర్ రెడ్డి జయంతి వేడుకలు



గండిపేట, జూలై 1 (లోకల్ గైడ్): ప్రముఖ సినిమా నిర్మాత, దర్శకుడు, నటుడు కీర్తిశేషులు డా. ప్రభాకర్ రెడ్డి 91 వ జయంతి వేడుకలు బుధవారం నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని చిత్రపూరిలో సినీ వర్కర్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. ప్రభాకర్ రెడ్డి సతీమణి సంయుక్త ప్రభాకర్ రెడ్డి, ఆయన ఇద్దరు కుమార్తె లు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు సినీ ప్రముఖులు సినీ కార్మికులు ఆయన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సినీ రంగానికి అందించిన సేవలను స్మరించుకోవాలని అన్నారు. చిత్రపురి కాలనీ ఏర్పాటుకు, అభివృద్ధికి ప్రభాకర్ రెడ్డి చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఎందుకంటే మన సినీ కార్మికులకు ఒక గూడు ఉండాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కోట్ల విజయభాస్కర్ రెడ్డి వద్దకు వెళ్లి సినిమా వాళ్లకు స్థలం కేటాయించుటకు ఆలోచన చేస్తుంటే, అప్పుడు ప్రభాకర్ రెడ్డి 1992లో ఈ చిత్రపురి కాలనీ కోసమే మొదటిగా తన సొంత భూమి 10 ఎకరాల ను ఇస్తానని చెప్పిన తర్వాత ప్రభుత్వం 1994లో ల్యాండ్ కేటాయించడం జరిగిందని ఆమె అన్నారు. ఇప్పుడు ఆ ల్యాండ్ బంగారం అయింది - అదే ఈ చిత్రపురి, ఈ చిత్రపురి కాలనీకి ప్రభాకర్ రెడ్డి పేరు, విగ్రహం ఏర్పాటు చేసినందుకు మాజీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్ ను అభినందించారు. ఇంకా చిత్రపురి కాలనీ మరింత అభివృద్ధి చేయుటకు ఇప్పటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిఐసి సభ్యురాలుగా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. చిత్రపురి కాలనీ అభివృద్ధి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వల్లభనేని హైమాంజలి పి ఐ సి కమిటీ సభ్యులు రమేష్ బాబు, మాజీ సెక్రెటరీ దొర్రై, మాజీ కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.c

## కార్మిక హక్కులను కాపాడాలి.. డిప్యూటీ తహసిల్దార్ కు సిఐటియు విన్నది



లోకల్ గైడ్ఆమనగల్లు, జూలై 1: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించకుండా నేరుగా సంక్షేమ బోర్డు నుంచే అందించాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు ప్రభుత్వాన్ని




డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆమనగల్లులో ఆందోళన నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ వినోద్ కుమార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, సీఎస్‌సీ సంస్థ ద్వారా నిర్వహిస్తున్న హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేయాలని, సహజ మరణ బీమా పరిహారాన్ని ప్రస్తుతం ఉన్న రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న సంక్షేమ క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించి, అర్హులైన కార్మికులకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అన్ని పథకాలను పారదర్శకంగా అమలు చేసి, కార్మికుల హక్కులను పరిరక్షించే చర్యలు చేపట్టాలని వారు కోరారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ వినోద్ కుమార్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్, మండల గౌరవ అధ్యక్షుడు సురేందర్, ముఖ్య సలహాదారు ముక్కరి కృష్ణయ్య, సభ్యులు జంగయ్య, చంద్రయ్య, బక్యా, రవి, రాములు, శ్రీను, ఈదన్న, అంజయ్య, సాయిలు, బాలస్వామి, లక్ష్మయ్య, శ్రీశైలం, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ శోభ మేడం పదవీ విరమణ వేడుక ఘనంగా



లోకల్ గైడ్ జూన్ 30:ప్రభుత్వ వైద్య సేవల్లో ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించిన డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ శోభ మేడం పదవీ విరమణ సందర్భంగా మంగళవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ ఆరోగ్య మహిళా హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆసుపత్రి యాజమాన్యం, సహచర ఉద్యోగులు పాల్గొని శోభ మేడం సేవలను కొనియాడారు.రోగుల పట్ల మానవత్వంతో వ్యవహరిస్తూ, నర్సింగ్ సేవల్లో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసిన శోభ మేడం అనేక మంది నర్సులకు ఆదర్శంగా నిలిచారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆమె అందించిన సేవలు ఆసుపత్రికి చిరస్మరణీయమని, పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా శోభ మేడంను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా అభినందించారు. అనంతరం సహచరులతో కలిసి పదవీ విరమణ వేడుకను ఆప్యాయ వాతావరణంలో నిర్వహించారు.

## వీబీజీఆర్ఎస్ పథకాన్ని రద్దు చేయాలని సీఐటీయూ నిరసన

జూలై 1 నుంచి అమల్లోకి వచ్చిన వీబీజీఆర్ఎస్ పథకానికి వ్యతిరేకంగా వినతిపత్రం



లోకల్ గైడ్ బెజ్జంకి, జూలై 1:బుధవారం బెజ్జంకి మండల కేంద్రంలో జూలై 1 నుంచి కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన వీబీజీఆర్ఎస్ (ఎదీ+=ా) పథకాన్ని అమలు చేయవద్దని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం ఎంపీడీవో, గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ సంఘ ఎల్లయ్య మాట్లాడుతూ, కొత్త పథకం ఉపాధి హామీ కూలీల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని ఆరోపించారు. ప్రస్తుతం ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు అందిస్తున్నప్పటికీ, కొత్త విధానంలో పనుల ఎంపిక, అమలు వంటి అంశాలపై గ్రామపంచాయతీల అధికారాలు తగ్గించి, కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకే పనులు చేపట్టాల్సి వస్తుందని విమర్శించారు.గతంలో ఒకసారి హాజరు నమోదు చేస్తే సరిపోయేదని, ఇప్పుడు ఉదయం, సాయంత్రం రెండుసార్లు ఫేస్ ఐడెంటిఫికేషన్ ద్వారా హాజరు నమోదు చేయాల్సి వస్తుందని తెలిపారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ల వ్యవస్థను తొలగించడం వల్ల వారి ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా కమిటీ పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు బోనగిరి పరుశరాములు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బోనగిరి రాజలింగము పాల్గొన్నారు బోనగిరి నర్సయ్య, మహంకాళి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం: డీఎస్పీ నల్లపు లింగయ్య

### 180 ఇళ్లలో తనిఖీలు పత్రాలు లేని 55 వాహనాలు సీజ్



నారాయణపేట జూలై 1లోకల్ గైడ్:ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం అని నారాయణపేట డీఎస్పీ లింగయ్య తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం, నేరాల నియంత్రణ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచడం లక్ష్యంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని భీమండి కాలనీలో బుధవారం ఉదయం 6:30 గంటల నుంచి 8:30 గంటల వరకు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించినట్లు డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 75 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని కాలనీలోని 180 ఇళ్లలో సోదాలు నిర్వహించారు. తనిఖీల్లో సరైన పత్రాలు లేని 51 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, 2 కార్లు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.అదేవిధంగా కాలనీవాసులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని వివరించారు. కొత్త వ్యక్తులు కాలనీలో నివాసం ఉంటే వారి వివరాలను స్థానిక పోలీసులకు తెలియజేయాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే దయల్--100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రజల భద్రత కోసం ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వాటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ నేరాల నివారణ, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండే విధానాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం కోసం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాములను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు పోలీసులతో సమన్వయంతో పనిచేస్తే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. కాలనీల్లో అద్దెకు వచ్చే వ్యక్తుల పూర్తి వివరాలను గృహ యజమానులు తప్పనిసరిగా స్థానిక పోలీసులకు అందించాలని సూచించారు. అనుమానాస్పద కదలికలు, నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్ల మోసపూరిత ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తెలియజేయవద్దని ప్రజలకు సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించి వాహనాల సంబంధిత పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ శివ శంకర్, ఎస్ఐ లు ఏ వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి, నరేష్, కృష్ణ చైతన్య, గాయత్రి, పోలీసు సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ సమీపంలో రెండు బైక్ లు ఢీ

### ఒక్కరికి తీవ్ర గాయాలు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జులై 1: నిజామాబాద్? నగర శివారులోని కలెక్టరేట్ సమీపంలో బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు బైకులు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి.నిజామాబాద్ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖానాపూర్? గ్రామానికి చెందిన ఠాగూర్? తన బైక్? రిపేర్? కావడంతో మరో బైక్?కు తాడు కట్టి బైపాస్?కు తీసుకొస్తున్నాడు. ఈ క్రమంలో కలెక్టరేట్ దాటిన తర్వాత రాంగ్ రూట్?లో వచ్చిన మరో బైక్ ఠాగూర్ బైక్?ను బలంగా ఢీకొట్టింది. ఈ క్రమంలో ఠాగూర్?కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు. స్పందించిన 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని బాధితుడిని ప్రభుత్వ జనరల్ హాస్పత్రి కి తరలించారు. రూరల్ పోలీసులు వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాలల బస్సులకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి ఉండాలి.

పాఠశాలల బస్సుల డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజు సూచన. మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలు, బస్సు డ్రైవర్లతో సమావేశం. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం - ట్రాఫిక్ సిఐ సిహెచ్ రాజు.



లోకల్ గైడ్ రాజేంద్రనగర్ : పాఠశాలల బస్సులకు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగ్గా ఉండటంతో పాటు ఆయా బస్సులను నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సి.హెచ్ రాజు సూచించారు.



గతంలో పలుచోట్ల జరిగిన పాఠశాల బస్సుల ప్రమాదాలు, డ్రైవర్ల నిర్లక్ష్యంతో ఇతరు ఇతరులకు హాని జరగడం, పలుచోట్ల ట్రాఫిక్ ఆంతరాయం ఏర్పడిన సందర్భాలు గుర్తించుకొని ఆయా పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలు పాటిస్తూ ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా పాఠశాలలకు బస్సులు నడిపే డ్రైవర్లు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. బుధవారం మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పయనీర్ కాన్సెప్ట్ స్కూల్, గౌతమి మోడల్, శ్రీ నారాయణ తదితర పాఠశాలల్లో పాఠశాల యాజమాన్యాలు, బస్సుల డ్రైవర్లతో సమావేశాన్ని నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలు అంశాలను వివరించారు. డీసీపీ ట్రాఫిక్-××× డీసీపీ ఆదేశాల మేరకు ఎస్ఐలు/ఏఎస్ఐలతో కలిసి రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలను సందర్శించడం జరిగిందని ఇన్స్పెక్టర్ వివరించారు. విద్యార్థులను బస్సు లో ఎక్కించేటప్పుడు, దిగేటప్పుడు బస్సును రోడ్డు పై కాకుండా పార్కింగ్ ఉండే ప్రాంతాల్లో మాత్రమే ఆపాలి. బస్సు నడిపేటప్పుడు డ్రైవర్ లు సెల్ ఫోన్ మాట్లాడరాదు. బస్సులో పరిమితి మించి విద్యార్థులను ఎక్కించుకోరాదన్నారు. ప్రధానంగా మద్యం సేవించి బస్సు నడపరాదని తెలిపారు. సిగరెట్ కూడా తాగుతు నడపటరాదన్నారు. . పాఠశాలల బస్సులను నడిపే డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సులు తప్పక ఉండాలి .పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ ఇతర సంబంధిత పత్రాలు కచ్చితంగా ఉండాలి. పాఠశాల బస్సులకు నిర్దేశిత పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసుకోవాలి. విద్యార్థుల ఎక్కే, దిగే ప్రదేశాలు పాఠశాల ఆవరణలో ఉన్నాయా లేదా బయట ఉన్నాయా అనే అంశాల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల్లో రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు చేసి వాటి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. ప్రతిరోజూ పాఠశాల ప్రారంభం నుంచి ముగింపు సమయంలో ట్రాఫిక్ నియంత్రణ విధులను పాఠశాల సిబ్బంది నిర్వహిస్తున్నారా అనే అంశంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఇన్స్పెక్టర్ సూచించారు.

## బి జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి సి ఐ టి యు



నారాయణపేట జూలై 1లోకల్ గైడ్:వి బి జి రామ్ జీ చట్టాని రద్దు చేసి ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని బుధవారం మాగనూరు మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసు ముందు వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎంపీడిఓ శ్రీనివాసులుకు మెమోరాండం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూ జులై 1 నుండి విబిజి రాం జి చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పోరాడి వామపక్షాలు మద్దతుతో సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందనీ,వి బీ జి రామ్ జి చట్టాన్ని తెచ్చిందన్నారు. 125 రోజులు పని దినాలను ప్రచారం చేస్తున్నారు కానీ నిధులు కేటాయింపు బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకున్నదన్నారు. గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇచ్చేది దానిలో 40శాతం కోత పెట్టి 60 శాతం మాత్రమే ఇస్తుందని 40శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్తున్నారన్నారు. వ్యవసాయ పనుల సీజన్ లో 60 రోజులు పని బంద్ చేయాలని కొత్త చట్టంలో ఉన్నదన్నారు. కనీస వేతనాలు గురించి కొత్త చట్టంలో పేర్కొనలేదనీ అన్నారు. ఉదయం సాయంత్రం పని ప్రదేశంలో ఫోటోలు అప్లోడ్ చేయాలి ఫోటోలు అప్లోడ్ అయితేనే వేతనాలు వస్తాయి లేకపోతే రావు తెలిపారు. పని గ్రామపంచాయతీ ఎంపిక చేసే అవకాశం దీనిలో లేదన్నారు. కేంద్ర ప్రభుత్వమే ఎప్పుడు ఎవరికి ఎక్కడ పని పెట్టాలి అనేది నిర్ణయిస్తారన్నారు . సీనియర్ మేట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు కొత్త చట్టం అమలు అయితే కొనసాగే అవకాశం ఉండదనీ వారి ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందనీ ఆందోళన వ్యక్తం చేశారు. .విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మంగలి అశోక్ ఎంపీఆర్డీ మండల అధ్యక్షులు పుంజనూరు బాబు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే నరసింహ, రాఘవేంద్ర ఎస్ఎఫ్ఐ నాయకులు నయీమ్ ఉపాధి హామీ నాయకులు కే విష్ణ కూలీలు ఒంటెలి వెంకటయ్య ,బులిమిని తిప్పయ్య , నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## మీటర్ రీడింగ్ సులభతరం చేసిన
# విద్యుత్ శాఖ డిస్కమ్ లు



నారాయణపేట జూలై 1:లోకల్ గైడ్:తెలంగాణ సదరన్ విద్యుత్ సంస్థ మీటర్ రీడింగ్ ను సులభతరం చేస్తూ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ నూతన విధానం పై మీటర్ రీడర్స్ కు అవగాహన కల్పించేందుకు బుధవారం నారాయణపేట డిఈటి.రాజు నాయక్, ఏఈ. మహేష్ గౌడ్ లు క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్ళారు. మొదటగా డాటా డౌన్లోడ్ చేసిన తరువాత కొత్త ఆప్షన్ లో ఈ.ఆర్.ఓ. కోడ్ ఎంట్రి చేయాలన్నారు. అనంతరం సెక్షన్ కోడ్ , స్ట్రక్చర్ కోడ్, డి.టి.ఆర్.కోడ్ , ఈవిధంగా ఎంట్రీ చేసినట్లయితే ఫీడర్ మ్యాపింగ్, స్ట్రక్చర్ మ్యాపింగ్ అయిన తరువాత ఈ కొత్త యాప్ లో ఎడిట్ ఆప్షన్ ఇవ్వటం ద్వారా వినియోగదారుల నూతన ఫోన్ నెంబర్ ను ఎంట్రీచేసే అవకాశం ఉంది. ఈ విధానంలో బిల్లుల పెండింగ్ బాకాయిలు వినియోగ దారుని ఫోన్ ద్వారా బిల్లులు త్వరగా వసూలు చేసేందుకు అవకాశం ఉందని డిఈటి రాజు నాయాక్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ అవగాహన సదస్సు స్థానిక పాత బస్టాండ్ ప్రాంతంలో స్పాట్ బిల్లర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఈ మహేష్ గౌడ్, స్పాట్ బిల్లర్లు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు ఎస్పీ డాక్టర్ వినీత్.



నారాయణపేట జూలై 1:లోకల్ గైడ్:శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ జులై 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యం
## వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 01(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని, ఇందుకు ప్రజలందరి సహకారం ఎంతో అవసరమని వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి తెలిపారు.బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన ఆమె, ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సాయుధ పోలీసులు నూతన కమిషనర్ కు వందనం సమర్పి ంచారు.అనంతరం కమిషనర్ కార్యాలయం వెళ్తున్న మాజీ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ నుంచి నూతన పోలీస్ కమిషనర్ గాఎన్. శ్వేతా రెడ్డి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది నూతన పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, నోట్‌బుక్‌లను సీపీకి అందజేసి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి మాట్లాడుతూ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సమన్వయంతో కృషి చేస్తారని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించే విధంగా పోలీసింగ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తామని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి తెలియజేశారు.



## డ్రగ్స్‌కు దూరంగా ఉండండి..
## యువత భవిష్యత్తును కాపాడుకుందాం:
## ఆమనగల్ ఎస్‌హెచ్‌ఓ ఎస్. వెంకటేశ్వర్లు




లోకల్ గైడ్:ఆమనగల్, జూలై 1 మాదకద్రవ్యాల వినియోగం యువత జీవితాలను నాశనం చేస్తోందని, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని ఆమనగల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఎస్. వెంకటేశ్వర్లు ప్రజలకు, ముఖ్యంగా యువతకు విజ్ఞప్తి చేశారు.డ్రగ్స్ అలవాటు వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాల బారిన పడిన వారు ఆరోగ్య సమస్యలతో పాటు నేరాల బాట పట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు.డ్రగ్స్‌కు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. యువత చదువు, ఉద్యోగం, క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాలపై దృష్టి సారించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే డ్రగ్ కంట్రోల్ హెల్ప్‌లైన్ 1908 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు."డ్రగ్స్ వద్దు... జీవితాన్ని నాశనం చేసుకోవద్దు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. డ్రగ్స్‌ను ఖండిద్దాం.. సమాజాన్ని రక్షిద్దాం" అని ఎస్‌హెచ్‌ఓ ఎస్. వెంకటేశ్వర్లు ప్రజలకు సందేశమిచ్చారు.

## ప్రభుత్వాలు మారిన గుడిసెల బతుకులు మారలే....
## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి...

సిపిఐ జాతీయ సమితి సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం....




పెద్దపల్లి. జూలై. 01:(లోకల్ గైడ్ )ప్రభుత్వాలు మారిన పేదల గుడిసెల బతుకులు మాత్రం మారలేదని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఐ జాతీయ నాయకులు కలవేన శంకర్ అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ సదానందం అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ఆర్ గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ సభ్యులు కలవేన శంకర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలకు స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అలాగే ఎలాంటి స్థలం లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలోని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని చెబుతూనే మరోవైపు ఇండ్లులేని పేదల గుడిసెలు వేసుకుంటే కాంగ్రెస్ వాటిని తొలగించడం దుర్మార్గమైన చర్య అని దీనిపైన రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. అనంతరం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయినా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో జూలై 1న కలెక్టరేట్ల ముట్టడి జరిగిందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జిల్లా కార్యవర్గ సభ్యులు గోశిక మోహన్ గౌతమ్ గోవర్ధన్, కనకరాజ్, సిపిఐ కార్పొరేటర్ మార్కాపూర్ సూర్య, కోడం స్వామి, లెనిన్, శేఖర్, ఎల్లయ్య, సాయి, తిరుమల,శ్రీ పెద్దపల్లి మండల పట్టణ కార్యదర్శులు రమేష్, నవీన్ జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం, మనోజ్ కుమార్, రాజయ్య, మోహన్, తోడుపునూరి రమేష్, కరీం తదితరులు పాల్గొన్నారు

## ఏటీసీలో ప్రవేశాలకు గడువు పొడిగింపు.

- జులై 10 వరకు ఆన్లైన్ అప్లికేషన్ అవకాశం. - విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో శిక్షణ

- ఆసక్తి గల అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.- ఏటీసీ ప్రిన్సిపల్ విజయ్ కుమారి.



లోకల్ గైడ్/తాండూరు: తాండూరు పట్టణ పరిధిలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో, డబుల్ బెడ్‌రూమ్ గృహాల సమీపంలో ఉన్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)లో చేరేందుకు అడ్మిషన్ల గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు ఏటీసీ ప్రిన్సిపల్ విజయ్ కుమారి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...విద్యార్థులకు విశాలమైన, సౌకర్యవంతమైన తరగతి గదులతో పాటు డిజిటల్ బోర్డ్, ఆధునిక శిక్షణకు అవసరమైన పరికరాలు, యంత్రాలు, కంప్యూటర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యమైన సాంకేతిక శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే విధంగా కోర్సులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నిర్ణీత గడువులోగా అడ్మిషన్లు పొందాలని కోరారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం8499974115కు లేదా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కార్యాలయాన్ని నేరుగా సంప్రదించాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంబించిన ఆనంద్ గౌడ్



నారాయణపేట జూలై 1:లోకల్ గైడ్:మాగనూరు మండలం పర్మన్ దొడ్డి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటిని రిబ్బన్ కట్ చేసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ , సర్పంచ్ వెంకటేష్, ఉప సర్పంచ్ శ్రీకాంత్ గృహ ప్రవేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో పేదలకు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తుందన్నారు.ఈ ఇందిరమ్మ లబ్ధిదారులు అనురాధజయశ్రీమారెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డ్ మెంబర్లు, పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ఆర్టీసీ డిపో మేనేజర్



నారాయణపేట జూలై 1:లోకల్ గైడ్: నారాయణపేట ఆర్టీసీ బస్ డిపోకు నూతనంగా డిపో మేనేజర్గా వచ్చిన ఆర్. రామ్మోహన్ బుధవారం నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ని ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందచేశారు. అనంతరం జిల్లా ఎస్పీ డిపో మేనేజర్‌కు అభినందనలు తెలియజేస్తూ, ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన రవాణా సేవలు అందించడంలో పోలీసు శాఖ--ఆర్టీసీ శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## ఆర్‌ఎస్‌పీ భద్రత కుదింపు రాజకీయ కక్షలో భాగమే

-ప్రభుత్వం నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు తప్పవని హెచ్చరిక...

-ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల పెద్దపల్లి జిల్లా జేఏసీ అధ్యక్షులు మొలుమూరి శేఖర్.....




పెద్దపల్లి , జూలై 1: (లోకల్ గైడ్ )మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కల్పిస్తున్న భద్రతను తగ్గించడం రాజకీయ కక్షసాధింపులో భాగమేనని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల పెద్దపల్లి జిల్లా జేఏసీ అధ్యక్షుడు మొలుమూరి శేఖర్ ఆరోపించారు. బుధవారం పెద్దపల్లి అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ క్రాటాంక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. అనంతరం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రజల ముందుంచుతున్నందుకే ఆయనను లక్ష్యంగా చేసుకుని భద్రతను కుదించారని శేఖర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కలిసి ప్రణాళికాబద్ధంగా ప్రవీణ్ కుమార్‌ను రాజకీయంగా ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ అక్రమాలు, మైనింగ్ వ్యవహారాలు, ప్రజా సమస్యలపై ప్రవీణ్ కుమార్ నిరంతరం ప్రశ్నిస్తున్నందుకే ఆయనపై కక్షగట్టారని పేర్కొన్నారు. 26 సంవత్సరాలు పోలీసు అధికారిగా దేశానికి సేవలందించిన ఆయన, గురుకుల విద్యాసంస్థల కార్యదర్శిగా వేలాది మంది పేద విద్యార్థులను డాక్టర్లు, ఇంజినీర్లు, పైలట్లు, శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దిన దూరదృష్టి కలిగిన అధికారిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసు, ఫార్ములా-ఈ వ్యవహారం, ఫోక్స్‌కాన్ కేసు వంటి అంశాల్లో ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రజల దృష్టి మళ్లించేందుకే ప్రవీణ్ కుమార్ భద్రతను తగ్గించే చర్యలకు పాల్పడిందని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా ఆయనకు కల్పించాల్సిన భద్రతను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నాయకుడిపై ప్రభుత్వం వివక్ష చూపుతున్న భావన ప్రజల్లో కలుగుతోందని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరి నర్సయ్య, అరికిళ్ల ప్రసాద్, రవీందర్, నిరంజన్, మొలుమూరి వంశీ, నిఖిల్, అసంపల్లి రాకేష్, తిరుపతి, సదయ్య, సతీష్, శ్రీకాంత్, రాజేష్, పోచం, మురళి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలి
## విద్యార్థుల భద్రతపై డ్రైవర్లకు పోలీసుల ప్రత్యేక కౌన్సెలింగ్

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

మహాదేవ్‌పూర్ ఎస్.ఐ. ఎం. సాంబమూర్తి



భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి)పాఠశాల విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని మహాదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్కూల్ బస్సు డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన, కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహాదేవ్‌పూర్ ఎస్.ఐ. ఎం. సాంబమూర్తి మాట్లాడుతూ స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లు విద్యార్థుల ప్రాణాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అతివేగంగా వాహనాలు నడపడం, డ్రైవింగ్ చేస్తున్న సమయంలో మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వంటివి ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.బస్సుల్లో విద్యార్థులను నిర్ణీత సామర్థ్యానికి మించి ఎక్కించరాదని, ప్రతిరోజూ ఉదయం వాహనం బయలుదేరే ముందే బ్రేకులు, టైర్లు, లైట్లు తదితర అంశాలను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. విద్యార్థులు బస్సు ఎక్కే సమయంలో, దిగే సమయంలో పూర్తి జాగ్రత్తలు వహించాలని, పాఠశాల యాజమాన్యం మరియు తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలన్నారు. పిల్లల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ. సాంబమూర్తి హెచ్చరించారు.డ్రైవర్లు తప్పనిసరిగా పాటించాల్సిన నియమాలుఅతివేగం వద్దు నిర్దేశిత వేగ పరిమితిని దాటి వాహనాలను నడపరాదు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దు మద్యం మత్తులో వాహనాలు నడిపితే లైసెన్స్ రద్దుతో పాటు కఠిన శిక్షలు ఉంటాయి.మొబైల్ ఫోన్ వాడకం నిషేధం డ్రైవింగ్ చేస్తున్న సమయంలో ఫోన్ మాట్లాడటం లేదా సందేశాలు చూడటం చేయకూడదు పరిమితికి మించి ఎక్కించొద్దు బస్సు సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను కూర్చోబెట్టరాదు ఫిట్‌నెస్ పరిశీలన వాహనం కండిషన్‌ను (బ్రేకులు, టైర్లు, ఇండికేటర్లు) ప్రతిరోజూ తనిఖీ చేసుకోవాలి ట్రాఫిక్ రూల్స్ పాటించాలి రోడ్డు నిబంధనలను గౌరవిస్తూ సురక్షిత ప్రయాణానికి సహకరించాలి.అని ఎస్సై అన్నారు.

## జర్నలిస్ట్ కాలనీలో సమస్యలను పరిష్కరించండి



ఇబ్రహీంపట్నం జూలై 1( లోకల్ గైడ్ ) జర్నలిస్ట్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక జర్నలిస్టులు బుధవారం మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో తాగునీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాల సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రం స్వీకరించిన మున్సిపల్ కమిషనర్, చైర్మన్ సానుకూలంగా స్పందించారు. సమస్యలను పరిశీలించి త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చెరుకూరి మల్లేష్, హనుమంతు సుదర్శన్, చెనమోని గోపాల్, మహేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులుంటే
## తన దృష్టికి తీసుకురావచ్చు -ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్.



లోకల్ గైడ్, రాజేంద్ర నగర్ : సర్ ప్రక్రియలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావచ్చునని రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం మైలార్దేవ్ పల్లి డివిజన్ లోని గణేష్ నగర్ లో బిఎల్‌ఓలతో కల్సి ఓటర్లకు సర్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్‌ఓ తో మాట్లాడుతు ప్రతీ ఓటరకు విధిగా సర్ పత్రాలు పంపిణీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు అలాగే ఓటర్లకు కూడా ప్రతి ఒక్కరూ సర్ ఫారం నింపి దగ్గరలో ఉన్న బిఎల్‌ఓ కు అందజేయాలని సూచించారు. ఇది చాలా అత్యంత ముఖ్యమైన ప్రక్రియ కాబట్టి ప్రతి ఓటరు విధిగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బి ఎల్‌ఓలు పాల్గొన్నారు.

## భర్తను చంపించిన భార్య -మద్యం వేధింపులే కారణమా...?





పెద్దపల్లి. జూలై,01:(లోకల్ గైడ్ )పెద్దపల్లి బస్టాండ్ సమీపంలోని హనుమాన్ నగర్‌లో బుధవారం దారుణ ఘటన చోటుచేసుకుంది.గద్దల శ్రీనివాస్ అనే వ్యక్తి తన భార్య పుష్పలత చేతిలోనే దారుణ హత్యకు గురయ్యాడు.స్థానికంగా అందుతున్న సమాచారంమేరకు,భార్యాభర్తలైన శ్రీనివాస్,పుష్పలతల మధ్య గత కొంతకాలంగా ఆర్థికపరమైన గొడవలు జరుగుతున్నాయి.శ్రీనివాస్ ప్రతిరోజూ మద్యం సేవించి వచ్చి తనను తీవ్రంగా హింసించేవాడని, ఆ వేధింపులను భరించలేకే చివరకు ఈ ఘోరానికి ఒడిగట్టాల్సి వచ్చిందని భార్య పుష్పలత ప్రాథమిక విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది.ఘటనా స్థలంలో శ్రీనివాస్ రక్తపు మడుగులో పడి ఉండగా,సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి,దర్యాప్తు ప్రారంభించారు.ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగుతోంది.

## ఎస్ ఐ ఆర్ లో పొరపాట్లకు తావివ్వొద్దు.బి అదనపు కలెక్టర్ శ్రీను



నారాయణపేట జులై 1(లోకల్ గైడ్ ):కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐఅర్ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు అని పకడ్బందీగా నిర్వహించాలని అదనపు రెవెన్యూ కలెక్టర్ శ్రీను అధికారులను ఆదేశించారు.బుధవారం మాగనూర్ లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ నీ మాగనూర్ మండలం గ్రామంలో పరిశీలించారు.ఈ సందర్భంగా, బిఎల్ వో లు, సూపర్‌వైజర్‌లతో మాట్లాడుతూ అర్హులైన ఓట్లు నమోదు చేయాలని సూచించారు.ఫారాలపంపిణీ ప్రక్రియను నిర్వహిస్తు న్నప్పుడు, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని వారికి సూచించారు. అన్ని ఎస్ఐ అర్ కార్యకలాపాలను ఖచ్చితత్వం, శ్రద్ధతో సకాలంలో, సమయాను కూలంగా పూర్తి చేయడం యొక్క ప్రాముఖ్యతను అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.


## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తుల ఆహ్వానం...
## జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్



పెద్దపల్లి, జూలై 01:(లోకల్ గైడ్ )2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తుందని పెద్దపల్లి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ బుధవారం ప్రకటనలో తెలిపారు.ఈ పథకం ద్వారా విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఆసక్తి గల అభ్యర్థులు జూలై 01, 2026 నుండి ఆగస్టు 31, 2026 లోపు అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చిత్రపురి కాలనీ సినీ వర్కర్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రముఖ నటుడు, నిర్మాత, దర్శకుడు కీర్తిశేషులు

డా. ప్రభాకర్ రెడ్డి 91వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



కుత్బుల్లాపూర్ జులై 01 (లోకల్ గైడ్ ప్రతినిధి)చిత్రపురి కాలనీసినీ వర్కర్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రముఖ నటుడు, నిర్మాత, దర్శకుడు కీర్తిశేషులు డా. ప్రభాకర్ రెడ్డి 91వ జయంతి వేడుకలు చిత్రపురి కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. ప్రభాకర్ రెడ్డి సతీమణి సంయుక్త ప్రభాకర్ రెడ్డి, ఆయన ఇద్దరు కుమార్తెలు పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు సినీ ప్రముఖులు, సినీ కార్మికులు జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన సినీ రంగానికి, సమాజానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సంయుక్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. చిత్రపురి కాలనీ ఏర్పాటుకు, అభివృద్ధికి డా. ప్రభాకర్ రెడ్డి చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ప్రస్తుతం ఐదు వేలకుపైగా కుటుంబాలు సంతోషంగా నివసిస్తున్నాయంటే అది ఆయన దూరదృష్టి, సేవాభావం వల్లేనని పేర్కొన్నారు. చిత్రపురి కాలనీలో డా. ప్రభాకర్ రెడ్డి పేరును నిలబెట్టి, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వల్లభనేని అనిల్ కుమార్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారానికి త్వరలోనే కృషి చేస్తామని, నిజమైన సినీ కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలుతీసుకుంటామని చెప్పారు.అలాగే, తనను పీఐసీ సభ్యురాలిగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంయుక్త ప్రభాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్ మాజీ కౌన్సిలర్ వల్లభనేని హైమాంజలి,పిఐసి కమిటీమెంబర్స్ రమేష్ బాబు మాజీ సెక్రెటరీ దొరై ,మాజీకమిటీమెంబర్స్ కాలనీవాసులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో ఉండాలి...
## అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి



లోకల్ గైడ్. ఖమ్మంబూత్ లెవల్ అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించాలిస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన అదనపు సిఇఓఅర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అదనపు సీఈవో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. ఈ. శ్రీజ తో కలిసి క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. బుధవారం కూసుమంచి మండలం జుజ్జుల్ రావుపేట, కొనిజర్ల మండలం తనికెళ్ళ, వైరా మండలం కేజీ సిరిపురం గ్రామాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ సరళిని అదనపు సిఇఓ పరిశీలించారు.ఈ సందర్భంగా పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు సీఈవో, బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), సూపర్వైజర్ల పనితీరును పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సేకరణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ధ్రువీకరణ ప్రక్రియ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, దోషరహితంగా రూపొందించడమే లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో నమోదు చేయడంతో పాటు, మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, డూప్లికేట్ నమోదులను నిబంధనల ప్రకారం తొలగించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి, ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని, ఫారాల నింపడంలో సహకరించాలని అదనపు సిఇఓ అన్నారు.బీఎల్‌వోలు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో ఎస్ఐఆర్ కీలకమని, ఈ ప్రక్రియను సమయపాలనతో పూర్తి చేయాలని అన్నారు. అదనపు సిఇఓ తనిఖీ సందర్భంగా మండల తహశీల్దార్లు, బిఎల్ఓ లు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నమోదు తప్పనిసరి -
## ఆదిభట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్



ఇబ్రహీంపట్నం జూలై 1 ( లోకల్ గైడ్ )రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ జిహెచ్ఎంసి డివిజన్ 54 లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తూ విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తున్న ఆదిభట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్, బిఎల్ఓ ల బృందం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దేశవ్యాప్తంగా ఒక పార్టీకి సంబంధించినది కాదని, ప్రతి పౌరుడు నమోదు చేసుకోవాలని, ఒక ఓటు ఉండాలని, ఉద్దేశంతో ఈ కార్యక్రమం తీసుకోవడం ప్రభుత్వం హర్షణీయమని, అధికారులు కూడా సర్ ఓటర్ నమోదు కార్యక్రమంలో జాగ్రత్త వహించాలని, స్థానికంగా ఉండే ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని, అధికారులు తగిన సూచనలు చేయాలని కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్ అన్నారు,

## విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

మైనార్టీ సంక్షేమ అధికారి రషీద్



నారాయణపేట జూలై1( లోకల్ గైడ్ ):విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించాలని మైనారిటీ సంక్షేమ అధికారి ఎంఏ రషీద్ అధికారులను ఆదేశించారు.బుధవారం పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను మైనారిటీ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న విద్యాసదుపాయాలు,తరగతి గదులు, వసతి గృహాలు,తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు,పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లు మరియు ఇతర మౌలిక వసతులను క్షుణ్ణంగాపరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందుబాటులో ఉండేలా నిరంతరం చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం పాఠశాల వంటశాలనుసందర్శించి,ఆహార తయారీ విధానం,పరిశుభ్రత ప్రమాణాలు,నిల్వ చేసిన ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు.విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారంనాణ్యమైన,పోషకాహారం అందించాలని, వంటశాలలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సూచించారు.విద్యార్థులఆరోగ్యం,భద్రత,విద్యా ప్రమాణాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహబూబ్ ఖాన్,అధ్యాపకులు,వార్డెన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అకాడమిక్ ఇన్ స్టక్టర్లను వెంటనే నియమించాలి.

పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై జనార్ధన్ రెడ్డి




నారాయణపేట జూలై 1( లోకల్ గైడ్ ): ఉపాధ్యాయులు కొరతను అదుగ మించేందుకు ప్రభుత్వం వెంటనే ఇన్స్ స్టక్టర్లను నియమించాలని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి కోరారు.బుడవాసన్ నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు కళాశాలలో నిర్వహించిన మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల అత్యవసర సమావేశంలో పీఆర్టీయూ టీఎస్ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లాలోని విద్యార్థుల నిష్పత్తి ఉపాధ్యాయుల నిష్పత్తి పోలిస్తే చాలా మంది ఉపాధ్యాయుల కొరత ఉందని అందువలన ప్రభుత్వం వెంటనే అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించి పాఠశాలలకు వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు సహకరించాలని కోరారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు వలస వచ్చిన విద్యార్థులు తిరిగి ప్రైవేటు వైపు వెళ్లకుండా ఉండాలంటే వెంటనే అకాడమిక్ ఇన్స్టకర్స్ నియామకాలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ప్రతి కార్యక్రమానికి యుడైస్ కొలమానం కావడం వల్ల పాఠశాలలు చేరిన ప్రతి విద్యార్థిని యుడైస్ లో వచ్చే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సంఘ పక్షాన సూచించారు. మండలాల నుండి వచ్చిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనేక అంశాల మీద సుదీర్ఘంగా చర్చించారు. ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, అదేవిధంగా మెరుగైన ఫిట్మెంట్తో పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము ఆగస్టు నెలలో పదోన్నతులు బదిలీలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం రఘువీర్ ఎం జనార్ధన్ సత్యనారాయణ రెడ్డి రమేష్ భాస్కర్ సూర్యప్రకాష్ గోపాల్ రెడ్డి బాబు బలరాం తిమ్మన్న అజయ్ శ్రీనివాస్ గౌడ్ భీమేష్ ప్రకాష్ అనంతయ్య గోవర్ధన్ నరసింహారెడ్డి లక్ష్మణ్ జైరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి నేత వెంకట్రాములు జన్మదిన వేడుకలు



నారాయణపేట జూలై 1( లోకల్ గైడ్ ):నారాయణపేట జిల్లా బిజెపి కోశాధికారి సిద్ది వెంకట్ రాములు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు,అభిమానులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కాగా వెంకట్రాములు భార్య మాజీ కౌన్సిలర్ విశాలాక్షి,కూతురు డాక్టర్ అర్చనతో కలిసి స్వర్ణగిరి స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అందరూ సుఖంగా ఉండాలని ప్రజా సేవ చేసే శక్తిని ఇవ్వాలని వేడుకున్నారు.

## పేటలో పశువుల సంత పునః ప్రారంభించిన కలెక్టర్



నారాయణపేట జూలై 1:( లోకల్ గైడ్ )నారాయణ పేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పశువుల సంత బుధవారం పునః ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి, పుర చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల తో కలిసి మార్కెట్ యార్డులో పశువుల సంత ను ప్రారంభించారు. అనంతరం మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ పాలక వర్గ సభ్యులతో కలెక్టర్ సమావేశం అయ్యారు. పాలకవర్గం, అధికారులు ఈ నామ్ ను సమర్థ వంతంగా అమలు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంవో బాలా మణి, మార్కెట్ కార్యదర్శి భారతి, సూపర్ వైజర్ లక్ష్మణ్, మార్కెట్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ నేతల సీతారాం ధూళిపాళ,
## కుంభ గల్ల ధనరాజ్ జన్మదిన వేడుకలు



గండిపేట జూలై 1 (లోకల్ గైడ్): నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ,కుంభ గల్ల ధనరాజ్ జన్మదిన వేడుకలను బుధవారం మణికొండ నేక్నంపూర్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వారికి నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు, అలాగే ఇద్దరికి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నాయకులు కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ది సిటిజన్ కౌన్సిల్ సభ్యులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంలో బూత్ లెవల్
## ఏజెంట్ లు పాల్గొనాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




లోకల్ గైడ్. ఖమ్మంప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల సేకరణ జరగాలిబీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలిరాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ఖమ్మంస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్ లు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో రానున్న 15 రోజులు కీలకమని, ప్రక్రియ విజయవంతానికి సహకరించాలని అన్నారు. ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని పూరించిన పిదప తిరిగి స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. ఈ దశలో బూత్ లెవల్ ఏజంట్ లు ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి, బూత్ స్థాయి అధికారులకు అందజేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 95.78 శాతం పూర్తయినట్లు, డిజిటలైజేషన్ ప్రక్రియ చేపడుతునట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) క్రీయాశీలకంగా ఉండి, వివరాల సేకరణలో సహకరించాలన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో ఎవరి




పేరు లేకపోయినా తప్పనిసరిగా అభ్యంతరం నమోదు చేయాలని, అభ్యంతరం నమోదు చేయకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి అర్హమైన ఓటరు ఓటు హక్కు కొనసాగేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి అన్సారీ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి నూతి సత్యనారాయణ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు భూక్యా శ్యామసుందర్ నాయక్, వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, కె. వెంకట్ రావు, మంకెన రమేష్, కోడిరెక్క ఉమాశంకర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. నర్సింహారావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం
## ఎస్ ఐ ఆర్ 2026 లో ఓ టర్ జాబితా పంపిణీ

ఉప్పెడు వీరాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ జెజ్జరి మానస రామకృష్ణ



ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపురం లోకల్ గైడ్ :-ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉప్పెడు వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలో భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ(ఎస్ఐఆర్ 2026) కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలోని ఓ టర్ జాబితాను ఉప్పెడు వీరాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ జజ్జరి మానస రామకృష్ణ ఎస్ ఐ ఆర్ పత్రాలను గ్రామ ప్రజలకు అధికారికంగా అందజేశారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి(18)సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ప్రజలు తమ కుటుంబ సభ్యుల ఓటర్ వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు పేరు ఫోటో చిరునామా వయసులో ఏమైనా వయసులో ఏమైనా తప్పులు ఉంటే సవరణకు కొత్త ఓటర్ల నమోదు మరణించిన లేదా శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు తొలగింపునకు బి ఎల్ ఓ ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ జజ్జరి మానస రామకృష్ణ కోరారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాలు పక్కాగా నింపాలి

ఓటర్లకు బీఎల్ఓ లు సహాయం అందించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సిరిసిల్ల పట్టణంలోని 33 వార్డులో జిల్లా కలెక్టర్ పరిశీలన






రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాలు పక్కాగా నింపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ కార్యక్రమాన్ని సిరిసిల్ల పట్టణంలోని 33 వార్డులో బూత్ నంబర్ 163,164, 166 కేంద్రాల పరిధిలో బుధవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించి.. పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. బూత్ లెవల్ అధికారి (బీ ఎల్ ఓ) లు ఓటర్లకు ఇప్పటికే పంపిణీ చేసిన ఫారాలతోపాటు ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకోవాలనిసూచించారు. ఫారంలో అన్ని వివరాలు పక్కాగా నింపాలని ఆదేశించారు. అన్ని వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. పరిశీలనలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ట్రాన్స్‌జెండర్ మృతి

జీపును వెనుక నుంచి ఢీకొట్టిన ఆటో.. మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయిన అమ్ములు



లోకల్ గైడ్:ఆమనగల్, జూలై 1 రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గేటు సమీపంలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాన్స్‌జెండర్ అమ్ములు మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, రోడ్డుపై వెళ్తున్న జీపును అదే దిశలో వెనుక నుంచి వస్తున్న ఆటో ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఢీకొన్న తీవ్రతకు ఆటోలో ప్రయాణిస్తున్న ట్రాన్స్‌జెండర్ అమ్ములు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రురాలిని చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే మార్గమధ్యంలోనే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.సమాచారం అందుకున్న ఆమనగల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ప్రమాదానికి జీపు, ఆటో డ్రైవర్ల నిర్లక్ష్యం కారణమా? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ ప్రమాదంతో ఆకుతోటపల్లి గేటు పరిసర ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా పూర్వ విద్యార్థుల1999-2000 ఆత్మీయ సమ్మేళనం
## -పాతికేళ్ల తర్వాత గురువులు, స్నేహితులతో కలయిక..
## జిన్నారం జడ్పీ ఉన్నత పాఠశాల బ్యాచ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు.




లోకల్ గైడ్ /సంగారెడ్డి :దాదాపు పాతికేళ్ల తర్వాత తమ బాల్య స్నేహితులు, చదువు చెప్పిన గురువులను ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థుల ఆనందానికి అవధులు లేకపోయాయి. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, గురువుల ఆశీస్సులు పొందుతూ జిన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 విద్యా సంవత్సరం విద్యార్థులు నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. జిన్నారం శివారులోని ఇంద్రసేనారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమం ఆప్యాయత, అనుబంధాలకు ప్రతీకగా నిలిచింది.దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న సహాధ్యాయులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. పాఠశాల రోజుల్లో జరిగిన సరదా సంఘటనలు, తరగతి గదుల అనుభవాలు, క్రీడా పోటీలు, వార్షికోత్సవాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సందడిగా గడిపారు. కొందరు తమ వద్ద భద్రపరచుకున్న పాత ఫొటోలను చూపించుకుంటూ ఆ రోజుల మధుర క్షణాలను మరోసారి ఆస్వాదించారు.ఈ సందర్భంగా తమ జీవితాలకు బాటలు వేసిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. గణితశాస్త్ర ఉపాధ్యాయులు అనంతరెడ్డి, ఆంగ్ల ఉపాధ్యాయులు యాదగిరి, కృష్ణారెడ్డి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బిక్షపతి, తెలుగు ఉపాధ్యాయులు శర్మలను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. గురువుల పట్ల తమకున్న గౌరవం, ప్రేమను చాటుకుంటూ వారి ఆశీస్సులు పొందారు.పూర్వ విద్యార్థులలో పలువురు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవడం గురువులకు ఆనందాన్ని కలిగించింది., ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న తమ శిష్యులను చూసి ఉపాధ్యాయులు గర్వం వ్యక్తం చేశారు. "విద్యార్థుల విజయమే గురువులకు నిజమైన గౌరవం" అని పేర్కొంటూ, జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.విద్యార్థి దశలో గురువులు అందించిన మార్గదర్శకత్వం తమ జీవితాన్ని తీర్చిదిద్దిందని పలువురు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. క్రమశిక్షణ, విలువలు, సమాజపట్ల బాధ్యత వంటి అంశాలను గురువుల నుంచే నేర్చుకున్నామని గుర్తు చేసుకున్నారు. తమపై గురువుల ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ, భవిష్యత్తులో కూడా ఇటువంటి సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించారు.సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్న ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆత్మీయతకు, గురు-శిష్య, బంధానికి ప్రతీకగా నిలిచాయి. పాతికేళ్ల తర్వాత కలుసుకున్న ఈ కలయిక అందరి హృదయాలను హత్తుకుని, మరపురాని అనుభూతులను మిగిల్చిందని గురువుల ఆశీస్సులు, స్నేహితుల అనుబంధాలు జీవితాంతం తమతోనే ఉంటాయని పూర్వ విద్యార్థులు భావోద్వేగంగా పేర్కొన్నారు.

## విద్యార్థినీ, విద్యార్థులకు పాటల పోటీలు
## --- అశక్తి గల గాయకులు పేర్లు నమోదు చేసుకోవాలి.
## -- -- డి రవిప్రసాద్ జర్నలిస్టు..



ప్రస్తుతం గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సాంస్కృతిక కళలు కనుమరుగైపోతున్న నేపథ్యంలో కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డి రవిప్రసాద్ జర్నలిస్ట్ బుదవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమాజానికి పెను సవాలుగా మారుతున్న అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపాలంటే విద్యార్థినీ, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ విజ్ఞానం, వినోదం, దేశభక్తి, సామాజిక అంశాలపై ఆసక్తిని పెంపొందించి వారిలో ఉన్న మానసిక ఒత్తిళ్లను తొలగించుటకు గొప్ప సంకల్పంతో "సిటిజన్ న్యూస్"చేపట్టిన స్వరాంజలి కార్యక్రమాన్ని ఆదరించి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు . స్వరాంజలి పాటల పోటీలలో విద్యార్థినీ విద్యార్థులు (సీనియర్, జూనియర్) పాల్గొని మీ టాలెంటును నిరూపించుకొని మండల, జిల్లాస్థాయిలో ప్రముఖుల చేత బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నాని తెలిపారు. ఆసక్తి గల గాయకులు ఈ సెల్ ఫోన్ (7337481710) కు తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

## ఐ.డీ.ఓ.సీలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లు కలెక్టర్ ఇలా త్రిపాఠి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 01 : భూగర్భ జలాలను పెంపొందించేలా సమీకృత కార్యాలయాల సముదాయంలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లను నిర్మించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో గల జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటర్ భవనంలోని రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. దీని నిర్మాణం వల్ల ఏమేరకు భూగర్భ జలాలు వృద్ధి చెందాయి, నిర్మాణానికి అయిన వ్యయం ఎంత తదితర వివరాలను ఆరా తీశారు. ఇదే తరహాలో ఐ.డీ.ఓ.సీలోనూ అనుకూలమైన చోట రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తరహా వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల వల్ల వర్షపు జలాలు వృధా కాకుండా భూగర్భ జలాలు ఎంతో వృద్ధి చెందుతాయని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సాయాగౌడ్ తదితరులు ఉన్నారు.

## సీనియర్ న్యాయవాది మల్లికార్జున జన్మదిన వేడుకలు



నారాయణపేట జూలై 1:నారాయణపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సీనియర్ న్యాయవాది మల్లికార్జున్ 63వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లికార్జున నుషాలువాలతో సన్మానిస్తూ కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ అదనపు న్యాయవాది నందు నామాజీ ,బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దామోదర్ గౌడ్ ఎం చెన్నారెడ్డి ఎస్ నారాయణ మాజీ పీపీ ఆకుల బాలప్ప మాజీ ఏజీపీ న్యాయవాదులు సతీష్ గౌడ్ సురేంద్ర చారి లతో మక్తల్ బార్ అసోసియేషన్ దత్తాత్రేయ, ఏం భరత్ కలిసి సన్మానించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు, వారి సహాయకులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి పై రైతులకు అవగాహన కల్పించాలి
## ఏవోలు, ఏ ఈ వో లు పనితీరులో మార్పు రావాలి.
## జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.



నారాయణపేట జూలై 1:పంటల మార్పిడి పై జిల్లా రైతులకు మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. ఏవోలు, ఏ ఈ వో లు తమ పనితీరు ను మెరుగు పరచుకోవాలని ఆమె సూచించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ వార్షిక ప్రణాళిక పై జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్ తో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంట మార్పిడి విధానాన్ని అమలు చేయడంలో ఏ ఈ వో పాత్ర ఎంతో కీలకం అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో పంటల మార్పు గురించి రైతులకు తెలియ జేయాలన్నారు. రైతులు సాగుకు సన్నద్ధం అయ్యే సమయంలోనే వారికి పంటల మార్పిడి గురించి చెబితే ప్రయోజనం ఉంటుందన్నారు. మట్టి నమూనాల సేకరణ,పార్మర్ రిజిస్ట్రీ, ఎరువులు, విత్తనాల పంపిణీ తదితర వ్యవసాయ అనుబంధ కార్యక్రమాల అమలు కోసం అధికారులు తమ పని తీరును మెరుగు పరుచుకోవాలనీ, ఇక పై వారం, నెల రోజుల ఏ వో లు, ఏ ఈ వో ల హాజరు,పర్యటన లు, పని తీరు పై నివేదిక ఇవ్వాలని, పనితీరు మెరుగు పరచుకోకపోతే సంజాయిషీ కోరాలని జిల్లా వ్యవసాయ అధికారినీ కలెక్టర్ ఆదేశించారు. ఆయిల్ ఫామ్ అంటే కేవలం ఉద్యాన శాఖ కు సంబంధించినదే అని ఏ ఈ వో లు నిర్లక్ష్యం చేయకుండా ఉద్యాన శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని చేరుకోవాలని ఆమె స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరిగిందని చెప్పారు. సాయిల్ హెల్త్ కార్డ్స్ అప్ డేశన్ ఎలా జరుగుతోందని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఏ.డీ. ఏ నగేష్ కుమార్, అన్ని మండలాల ఏ వోలు, ఏ ఈ వో లు పాల్గొన్నారు.

## ఎస్. ఐ.ఆర్ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్



నారాయణపేట జూలై 1:ప్రత్యేక ఓటరు జాబితా సవరణ( ఎస్. ఐ.ఆర్) ప్రక్రియను వేగంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. నర్వ మండల కేంద్రంలో బుధవారం కలెక్టర్ ఎస్. ఐ ఆర్ ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఎన్యూమరేషన్ పత్రాలు నింపే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించి, ఈ సీ ఐ మార్గ దర్శకాల ప్రకారం గడువు లోగా వందశాతం ప్రక్రియ పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లారెడ్డి, బీ ఎల్ వో లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల నిబద్ధతతోనే ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన ఫలితాలు... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఫలితాలలో ఖమ్మం జిల్లా ఆదర్శంగా నిలవాలి

ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెరిగేందుకు ఎంఈఓలు నిరంతరం పర్యవేక్షించాలి

ఎం.ఈ.ఓ.లు, ప్రధానోపాధ్యాయు లతో విద్యా శాఖ బలోపేతం, పురోగతి పై సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూలై - 01:లోకల్ గైడ్ :ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తేనే విద్యార్థులకు మెరుగైన విద్య అందడంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని, విద్యాశాఖలో ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థులు--ఉపాధ్యాయుల హాజరు, యూనిఫారాల పంపిణీ, యూడైస్ అప్‌డేట్, ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని తరగతులతో పాటు ప్రీ-ప్రైమరీ తరగతుల్లో కూడా విద్యార్థుల నమోదు పెరిగేలా



చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యాశాఖకు సంబంధించిన అన్ని సూచీల్లో ఖమ్మం జిల్లా ముందంజలో నిలిచేలా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. యూడైస్ వివరాలను పూర్తిస్థాయిలో నవీకరించడంతో పాటు ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదును ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మండల విద్యాధికారులు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను తరచూ సందర్శిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచేందుకు సమర్థవంతమైన తరగతి గది బోధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.విద్యార్థులు స్వతంత్రంగా చదవడం, మాట్లాడడం, ఆలోచించడం, నేర్చుకున్న విషయాలను సృజనాత్మకంగా వ్యక్తీకరించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి పాఠశాలలో వార్షిక విద్యా ప్రణాళిక, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పాఠ్య ప్రణాళికలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. డిజిటల్ వనరులు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదుల్లో సమర్థవంతంగా వినియోగించాలని పేర్కొన్నారు.చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించి, ముఖ్యంగా పదో తరగతి ఫలితాలను మరింత మెరుగుపరిచేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, అందరూ సంకల్పంతో పనిచేస్తే ఖమ్మం జిల్లా విద్యా రంగంలో అగ్రస్థానంలో నిలుస్తుందని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తూ ఈ విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జి డీఈఓ సదానందం, విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, ఏఎంఓ పెసర ప్రభాకర్ రెడ్డి, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



లోకల్ గైడ్ /సంగారెడ్డి :డాక్టర్స్ డే సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని గోకుల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై వైద్యులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్లకు మెమెంటోలు అందజేసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజానికి వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వారి పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. అనారోగ్య సమయంలో ప్రాణాలను కాపాడేందుకు అహర్నిశలు శ్రమించే ప్రతి వైద్యుడు సమాజానికి స్ఫూర్తిదాయకుడని పేర్కొన్నారు. అనంతరం వైద్యులు, ఆసుపత్రి సిబ్బందితో కలిసి డాక్టర్స్ డే కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో రెజింతల్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మసూద్, శ్రవణ్ రెడ్డి, వాజిత్, విష్ణు, జలేందర్, దిలీప్, సంగమేష్, అఖిల్, హరివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 14,15 వార్డులలో ఎస్ఐఆర్ పరిశీలించిన నాయకులు



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం బెల్లంపల్లి పట్టణంలోని కన్నాలబస్తి14వ వార్డు బూత్ నెంబర్ 105,టేకులబస్తి 15వ వార్డు బూత్ నెంబర్ 99లలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను బెల్లంపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బెల్లంపల్లి పట్టణంలోని ఆయా వార్డులలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ అమలు తీరు,ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించి అర్హత గల ఓటర్ల ఒక్క ఓటు కూడా మిస్ కావద్దని సంబంధిత నాయకులను అధికారులను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎస్ఐఆర్ పారదర్శకంగా చేపట్టాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలని సంబంధిత బిఎల్ఓ,బిఎల్ఎ లకు సూచనలు చేశారు.ప్రజలు తమ ఓటు వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని,అవసరమైన పత్రాలను అందజేసి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎస్ఐఆర్ ఓటరు అవగాహన కార్యక్రమానికి స్థానిక ప్రజలందరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత,టిపిసిసి సభ్యులు చిలుముల శంకర్,ఎస్సీ సెల్ నాయకులుమల్లారపు చిన్నరాజం,ఎస్ఐఆర్ ప్రోగ్రామ్ నియోజకవర్గ ట్రైనర్ ఎండి ఖాజాపాషా,మాజీ కౌన్సిలర్ బొడ్డు నారాయణ,మంచిర్యాల జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి,టిపిసిసి ఎంసిడి జిల్లా కన్వీనర్ దేవసాని ఆనంద్,టేకుల బస్తి ఇంచార్జి కన్నూరి వెంకటేష్,ఆసరి అభిలాష్ యాదవ్,సాయి కిరణ్ యాదవ్,బొల్లి వంశీ,గజ్జల రామ్నాథ్,దూడపాక మనోజ్,బిఎల్ఓ సిద్ధంశెట్టి ఉమారాణి,99వ బిఎల్ఎ దీూూ చింతల లోకేష్,బిఎల్ఓ బండారి ముత్యాలు,కాంగ్రెస్ బిఎల్ఎలు రేగుంట రాజలింగు,గజ్జెల రాజశేఖర్,గద్దెల కుమార్,ఎండి వాహెబ్,ఎంఎ ఖలీల్,గజ్జల రాజశేఖర్,యూసుఫ్,కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు.బుధవారం జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య,వి రాములు,జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రజలకు ఎన్యుమరేషన్ ఫారాలు అందించామని,ఫారాలు పూరించిన తర్వాత బూత్ స్థాయి అధికారులు సేకరించి వాటిలోని సమాచారాన్ని బిఎల్ఓ యాప్ లో డిజిటలైజ్ చేయనున్నట్లు తెలిపారు.ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాలను సరైన సమాచారంతో నింపడంలో రాజకీయ పార్టీలచే నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లు ప్రజలకు సహకరించి,స్పష్టమైన సమాచారాన్ని పొందుపరిచేలా కృషి చేయాలని తెలిపారు.ఏజెంట్లు క్షేత్రస్థాయిలో ఎన్యుమరేషన్ ఫారం నింపేందుకు ప్రజలకు అందుబాటులో ఉండేలా రాజకీయ పార్టీలు చొరవ తీసుకోవాలని తెలిపారు.జూలై 24వరకు గడువు ఉన్నందున ఓటరు వివరాలను నింపిన ఎన్యుమరేషన్ ఫారాలను అందించని పక్షంలో ఓటు కోల్పోయే అవకాశం ఉందని,బూత్ స్థాయి ఏజెంట్లు,వాలంటీర్లు,యువత ఫారం పూరింపులో ప్రజలకు సహకరించాలని తెలిపారు.18సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించే విధంగా ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు.సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా 2002సంవత్సరంలో ఓటు హక్కు కలిగిన వారి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తు ప్రస్తుత సవరణ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు.ఇప్పటివరకు జిల్లాలో 72శాతం అనుసంధాన ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు.బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,డబుల్, షిఫ్టెడ్,డెత్ ఓటర్ల తొలగింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొరకు వాలంటీర్లకు,పంచాయతీ కార్యదర్శులకు,ఎన్సిసి విద్యార్థులకు శిక్షణ ఇచ్చామని,వారితో కలిసి ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేలా రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు.

## ఇంటి స్థలాలు -- డబుల్ బెడ్రూమ్ ఇళ్లు --
# పట్టాలు వెంటనే ఇవ్వాలి-సీపీఐ.

రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయం ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు.




లోకల్ గైడ్, రాజేంద్ర నగర్ : పేద ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేస్తూ అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంటి స్థలాలు, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, టి రామకృష్ణ లో డిమాండ్ చేశారు. బుధవారం రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పేదలకు ఎన్నో హామీలు ఇచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని తీవ్రంగా విమర్శించారు. సొంత ఇంటి కలతో వేలాది నిరుపేద కుటుంబాలు ఏళ్ల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పాలకులకు చీమకుట్టినట్టూ లేదన్నారు. భూమిలేని పేదలకు వెంటనే ఇంటి స్థలాలు కేటాయించి పట్టాలు అందించాలని, పూర్తికాని డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాలను తక్షణమే పూర్తి చేసి అర్హులకు అప్పగించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పేదల హక్కుల సాధన కోసం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు కన్యగారి నర్సింహ్మారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ యాదగిరి. రియాజ్ శేర్లింగంపల్లి మండలం కార్యదర్శి కె చందు యాదవ్. శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి. గండిపేట మండల కార్యదర్శి ఎన్. మల్లేష్. జిల్లా కౌన్సిల్ సభ్యులు జె ఆనంద్ గౌడ్ భారత జాతీయ మహిళా సమైక్య రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి కె లక్ష్మి రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శి జె విజయనంద్ గౌడ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు సుధాకర్. ఏఐటీయూసీ రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా, శంషాబాద్ మండల ప్రధాన కార్యదర్శి గిలకరాజు భవన నిర్మాణ కార్మిక సంఘం శంషాబాద్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్ . జి సత్యం.జె సదానంద గౌడ్ శంకరయ్య కె ఖాసీం. తుపాకుల రాములు ఎస్ కొండలయ్య జెట్టి శ్రీనివాస్ బి నారాయణ గంగారం తదితరులు పాల్గొన్నారు

## మిడ్జిల్‌కు సీఎం రాక చారిత్రాత్మకం
## 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానానికి జన్మభూమి నుంచే కృతజ్ఞత సభ

ఉమ్మడి మిడ్జిల్--ఉర్కొండ అభివృద్ధికి భారీ వరాలు.. జూలై 4 సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పిలుపు



మిడ్జిల్ జూలై 1 (లోకల్ గైడ్):రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానానికి పునాది పడిన మిడ్జిల్ మండలంలోనే ఆయన 20 ఏళ్ల రాజకీయ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ నిర్వహించనున్న బహిరంగ సభ చారిత్రాత్మకంగా నిలవనుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. జూలై 4న ముఖ్యమంత్రి మిడ్జిల్ మండల కేంద్రంలో పర్యటించనున్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు.సుమారు 20 సంవత్సరాల క్రితం ఇదే జూలై నెలలో సాధారణ కార్యకర్తగా మిడ్జిల్ మండలం నుంచి జడ్పీటీసీ అభ్యర్థిగా రాజకీయాల్లో అడుగుపెట్టిన రేవంత్ రెడ్డి, ప్రజల ఆశీస్సులు, కష్టపడి పనిచేసే తత్వంతో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ రాజకీయ ప్రస్థానంలో మిడ్జిల్ మండల ప్రజల ప్రేమ, ఆదరణ, ఆశీర్వాదాలు మరువలేనివని ముఖ్యమంత్రి స్వయంగా అనేక సందర్భాల్లో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.మిడ్జిల్ ప్రజలపై ఉన్న ప్రత్యేక అనుబంధం, కృతజ్ఞతాభావంతోనే ముఖ్యమంత్రి జూలై 4న మిడ్జిల్‌కు వస్తున్నారని తెలిపారు. ఈ పర్యటనలో ఉమ్మడి మిడ్జిల్--ఉర్కొండ మండలాల అభివృద్ధికి సంబంధించి భారీ నిధులు, కొత్త అభివృద్ధి పనులు, మౌలిక వసతుల విస్తరణ, రహదారుల అభివృద్ధి, తాగునీటి సదుపాయాలు, విద్యా--వైద్య రంగాల బలోపేతానికి సంబంధించిన పలు కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉందని వెల్లడించారు.అలాగే రైతులు, మహిళలు, యువత, స్వయం సహాయక సంఘాలు, పేద కుటుంబాలకు ఉపయోగపడే పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టే అవకాశముందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ పర్యటనతో మిడ్జిల్ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.జూలై 4న జరిగే బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని, జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు తరలివచ్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. సభా ప్రాంగణంలో పార్కింగ్, తాగునీరు, వైద్య శిబిరాలు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయని చెప్పారు.ముఖ్యమంత్రి రాజకీయ జీవితంలో 20 సంవత్సరాల మైలురాయిని పురస్కరించుకుని నిర్వహించే ఈ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, రైతులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. మిడ్జిల్ ప్రజల ఆదరణకు గుర్తుగా జరిగే ఈ సభ రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందే కార్యక్రమంగా నిలుస్తుందని ఆయన అన్నారు.

# అకడమిక్ ఇన్స్ట్రక్టర్లనునియమించాలి
# కలెక్టర్ కు పి ఆర్ టి యు వినతి



నారాయణపేట జూలై 1:అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను వెంటనే నియమించాలని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ప్రత్యేకంగా నారాయణపేట జిల్లాలో నియమించే విధంగా కృషి చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ప్రియాంక కు బుధవారం పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. పాఠశాలలో నమోదు పెరిగిన విద్యార్థులకు వెంటనే పాఠ్యపుస్తకాలు నోటుబు క్కులు దానికనుగుణంగా ఏకరూప దుస్తులను అందజేయాలని కోరారు.

## సీఎం పర్యటనకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు
## మిడ్జిల్‌లో పర్యటన స్థలాన్ని
## పరిశీలించిన జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్

ట్రాఫిక్, పార్కింగ్, బందోబస్తుపై అధికారులకు కీలక ఆదేశాలు





మిడ్జిల్, జూలై 1 (లోకల్ గైడ్): జూలై 4న మిడ్జిల్ మండల కేంద్రంలో జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యటన ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా జరిగేలా పోలీసు శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా హెలిప్యాడ్, సభా ప్రాంగణం, వీఐపీ రూట్, ప్రజల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు, బారికేడింగ్, పోలీసు బందోబస్తు తదితర అంశాలను ఎస్పీ నిశితంగా పరిశీలించారు. భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ చేపట్టాలని సూచించారు.ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, ప్రతి పోలీసు అధికారి అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు.అదేవిధంగా రెవెన్యూ, ఆర్ అండ్ బీ, విద్యుత్, వైద్య, అగ్నిమాపక తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి అన్ని ఏర్పాట్లను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పర్యటన విజయవంతానికి ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ పరిశీలనలో ఆర్ అండ్ బీ అధికారి శ్రీమతి సంధ్య, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్, సంబంధిత శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కమాలుద్దిన్ పూ ర్‌లో
## కోట మైసమ్మ అమ్మకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే .



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 1: ఖిల్లా ఘణపురం మండలం కమాలుద్దిన్ పూ ర్ గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పండుగ, కోట మైసమ్మ అమ్మ ఉత్సవాల్లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ ప్రజలతో కలిసి బొడ్రాయి వద్ద సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోట మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అమ్మ ఆశీస్సులు పొందారు. పండుగ ను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో బోనం కుండలను మోసుకుంటూ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మకు నైవేద్యాలు సమర్పించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో కళకళలాడగా మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షిస్తూ నిర్వహించే ఇలాంటి పండుగలు ప్రజల్లో ఐక్యత, భక్తి భావాలను పెంపొందిస్తాయన్నారు. గ్రామ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోట మైసమ్మ అమ్మ ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి, ఖిల్లా ఘణపూర్ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు నవనీత, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు క్యామా రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, క్యామ వెంకటయ్య, వెంకట్రావు, సోలిపురం రవీందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో పారదర్శకంగా
## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 1: భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సిద్దిపేట జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (రా×=-2026) కార్యక్రమం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కే. హైమావతి నేతృత్వంలో వేగంగా, పారదర్శకంగా కొనసాగుతోంది. కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లి నమోదిత ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తూ, వాటిని సక్రమంగా ఎలా పూరించాలో వివరంగా అవగాహన కల్పిస్తున్నారు.బీఎల్‌వోలతో పాటు రాజకీయ పార్టీలు నియమించిన బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) కూడా ఇంటింటికి తిరుగుతూ అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా సహకారం అందిస్తున్నారు.ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత మండలాల ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్‌వోలు) క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎన్యూమరేషన్ అధికారుల పనితీరును పర్యవేక్షిస్తున్నారు. అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారు.ఈ మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## చిన్నారిని ఆశీర్వదించిన గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూలై01(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన బిజెపి నాయకులు తౌటం నాగరాజు కూతురు అద్విక చెవులు కుట్టించిన కార్యక్రమానికి వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ , యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ , మండల ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి యాదగిరి ,మండల కార్యదర్శి ఓదెల అశోక్,కోశాధికారి మురికి మనోహర్ ,సీనియర్ నాయకులు వల్లే పర్వతాలు ,కక్కెర్ల సురేష్ రమేష్ ,దళిత మోర్చా మండల నాయకులు జన్ను మధు,బూత్ అధ్యక్షులు చుంచు కుమారస్వామి ,శివ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ అక్రెడిటేషన్ కార్డు విషయమై పోలీసులకు ఫిర్యాదు







నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 01 : వాట్సాప్, ఇతర సామాజిక మాధ్యమాల్లో పి. శ్రీనివాస్ అనే వ్యక్తి పేరుతో నకిలీ మీడియా అక్రెడిటేషన్ కార్డు చెలామణి అవుతున్న నేపథ్యంలో, ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని నిజామాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారిణి ఎన్.పద్మశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. సదరు కార్డు సమాచార పౌర సంబంధాల శాఖ, నిజామాబాద్ జిల్లా కార్యాలయం నుండి జారీ చేయబడలేదని స్పష్టం చేశారు. సదరు వ్యక్తి జిల్లా కలెక్టర్ గారి ఫోర్జరీ సంతకంతో నకిలీ కార్డును తయారు చేసినట్లు తమ దృష్టికి వచ్చిన వెంటనే, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశామని అన్నారు. ఎవరైనా ఈ తరహాలో నకిలీ, బోగస్ అక్రెడిటేషన్ కార్డులు తయారుచేయడం, వినియోగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి.
## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి.


ఇందిరమ్మ బిల్లులను వెంటవెంటనే చెల్లించాలి.

దివామపక్ష పార్టీల డిమాండ్.జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా.




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జులై 01: నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనల్లో భాగంగా సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్, న్యూడెమోక్రసీ, ఆరెస్పీ పార్టీల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించి, అడిషనల్ కలెక్టర్ భుజంగరావు కి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్, సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వరదయ్య, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి రాములు మాట్లాడుతూ నిరుపేదలకు పక్కా ఇల్లు నిర్మించి, గుడిసెలు లేని రాజ్యం తెస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. బిల్లులు పెండింగ్ లో ఉండడంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నత్త నడకన సాగుతుందన్నారు. ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వాలు ప్రకటిస్తున్నా, ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీలకు వేలాది ఎకరాలు ఉదారంగా అప్పగిస్తున్న ప్రభుత్వాలు, పేదల పట్ల మాత్రం నిరంకుశ వైఖరిని అవలంబిస్తున్నాయని ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ ఖాళీ స్థలాలలో నివాసముంటున్న పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు ఇవ్వాలన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 05లక్షలకు, కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షల కలిపి మొత్తం 10 లక్షలు ఇవ్వాలని కోరారు . పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. గత ప్రభుత్వం లాగే పేదలను మోసం చేస్తామంటే కుదరదన్నారు. అర్హులైన వారందరికీ ఇండ్లు ఉండేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో వామపక్ష పార్టీలన్నీ ఐక్య కార్యాచరణతో పేదలను ఏకంచేసి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు పెద్ది వెంకటరాములు, ఓమయ్య, రఘురాం, లింగం, విటల్, సుజాత, శివరాజ్, గంగారెడ్డి, అనిల్, నరేష్, అమూల్య, రఫీక్, సాయిలు, కిరణ్, శివరాజ్, సృజన్, గంగాధర్, లక్ష్మీ, నారాయణ తదితరులు కార్యకర్తలు మరియు ఇళ్ల స్థలాల బాధితులు పాల్గొన్నారు.

## ఉస్మానియా వైద్యుల అద్భుత రికార్డు: ఒకేసారి ఐదు అవయవాల మార్పిడి విజయవంతం.. సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు!



మేడ్చల్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :-ఏకబిగిన 36 గంటలపాటు శ్రమించి ఒకే రోగికి ఐదు అవయవాల మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అభినందించారు.సిరిసిల్లకు చెందిన 30 ఏళ్ల యువ ఇంజనీర్‌కు జీర్ణాశయం, డ్యూడెనమ్, ప్యాంక్రియాస్, చిన్నపేగు, పెద్దపేగు అవయవాలను ఒకేసారి మార్పిడి చేసి దేశంలోనే అరుదైన వైద్య ఘనతను సాధించినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఈ క్లిష్ట శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్యులు, నర్సులు, అనస్థీషియా నిపుణులు, ఇతర సిబ్బంది సేవలను ముఖ్యమంత్రి ప్రశంసించారు. రోగి ప్రాణాలను కాపాడేందుకు 36 గంటలపాటు నిర్విరామంగా శ్రమించిన ఉస్మానియా జనరల్ ఆసుపత్రి వైద్య బృందం అంకితభావానికి ఆయన అభినందనలు తెలిపారు.ఈ విజయం తెలంగాణ ప్రభుత్వ వైద్య సేవల సామర్థ్యాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిందని, ప్రజలకు అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ ఆసుపత్రులు ముందంజలో ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## సీఎం విజయ్‌పై 'హార్స్ ట్రేడింగ్' ఆరోపణలు!



చెన్నై: తమిళనాడు సీఎం విజయ్‌కు షాక్ తగిలింది. తమ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలను రాజీనామా చేసేలా విజయ్, టీవీకే సెక్రటరీ వైకో ప్రలోభ పెడుతున్నారని డీఎంకే ఆర్గనైజింగ్ సెక్రటరీ గవర్నర్‌కు లేఖ రాశారు. తమ ఎమ్మెల్యేలకు డబ్బుల ఆశ చూపుతూ హార్స్ ట్రేడింగ్‌కు పాల్పడుతున్నారని లేఖలో ఆరోపించారు. వారిద్దరిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని లేఖలో పేర్కొన్నారు. ఎన్నికలు ముగిసి దాదాపు రెండు నెలలు గడిచిన తమిళనాడు రాజకీయాలు ఇంకా చల్లబడడం లేదు. తాజాగా డీఎంకే పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.ఎస్ భారతి సీఎం విజయ్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఆ రాష్ట్ర గవర్నర్‌కు లేఖ రాశారు. ఆ లేఖలో... డీఎంకే పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు టీఎం, రాజేంద్రన్, సెంథిల్ సెల్వన్ లను తమ ఎమ్మెల్యే సభ్యత్వానికి రాజీనామా చేయాల్సిందిగా తమిళనాడు సీఎం విజయ్ ఒత్తిడి చేస్తున్నారు. దీనికోసం హార్స్ ట్రేడింగ్ ఎమ్మెల్యేల బేరసారాలకు పాల్పడుతున్నారు. కనుక గవర్నర్ తక్షణమే చర్యలు తీసుకొని పూర్తి స్థాయి విచారణకు ఆదేశించాలి. వీరిద్దరు డీఎంకే గుర్తుపై గెలిచిన వ్యక్తులు కనుక తప్పనిసరిగా ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. అదే విధంగా డీఎంకే ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.ఎస్. భారతి తమిళనాడు గవర్నర్‌తో పాటు అవినీతి నిరోధక శాఖ కు కూడా అధికారికంగా లేఖ రాశారు. అయితే ఇటీవల సీఎం విజయ్ తన మిత్రపక్షాలతో కలిసి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి VCK,IUML,MDMK పార్టీలను ఆహ్వానించారు. త్వరలోనే విజయ్ సెక్యులర్ ఫ్రంట్ అనే కొత్త కూటమిని ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా కొద్దిరోజుల క్రితం డీఎంకే అధినేత ఎం.కే స్టాలిన్ మాట్లాడుతూ తమిళనాడులో ఏ క్షణాన్నైన ఎన్నికలు రావచ్చు అన్నారు. దీంతో విజయ్ తన ప్రత్యర్థులకు చెక్ పెట్టి తన బలం పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నాడని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## మహంత్ నృత్య గోపాల్ దాస్‌కు తీవ్ర అస్వస్థత



అయోధ్య: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధ్యక్షుడు మహంత్ నృత్య గోపాల్ దాస్ అనారోగ్యంతో లక్నోలోని మేదాంత ఆస్పత్రిలో చేరారు. 86 ఏళ్ల వయసున్న మహంత్ నృత్య గోపాల్ దాస్ ఈ ఏడాది ఆస్పత్రిలో చేరడం ఇది రెండోసారి. గత జనవరిలో ఆయన అనారోగ్యానికి గురై 'మేదాంత'లోనే చికిత్స పొందారు. ఆ సమయంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా ఆయనను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహంత్ కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. 2022 ఏప్రిల్ 24న కూడా ఆయన యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్, కిడ్నీ ఇన్ఫెక్షన్, క్రానిక్ రీనల్ ఫెయిల్యూర్ వంటి సమస్యలతో మేదాంత ఆస్పత్రిలో చికిత్స పొందారు. అంతేకాకుండా గతంలో ఆయన కోవిడ్-19 బారిన పడి, వైద్యుల పర్యవేక్షణలో కోలుకుని అయోధ్యకు తిరిగి వచ్చారు. వయోభారం కారణంగా ఆయన నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో ఉంటున్నారు. మహంత్ నృత్య గోపాల్ దాస్ 1938 జూన్ 11న మథురలో జన్మించారు. అయోధ్యలోని అతిపెద్ద ఆలయమైన 'మణి రామ్ దాస్ కీ చావని'కి ఆయన పీఠాధిపతిగా ఉన్నారు. 1993లో విశ్వహిందూ పరిషత్ ఏర్పాటు చేసిన రామ్ జన్మభూమి న్యాస్ ట్రస్ట్‌కు ఆయన అధ్యక్షుడిగా వ్యవహరించారు. దశాబ్దాలుగా సాగిన రామ్ జన్మభూమి ఉద్యమంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. 2001లో ఆయనపై, ఆయన శిష్యులపై బాంబు దాడి జరగ్గా, స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు. ఆ తర్వాత 2003లో ఆయన రామ జన్మభూమి న్యాస్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు.

## రాఘవ్ చద్దాకు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురు



న్యూఢిల్లీ: రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా తన పర్సనాలిటీ రైట్స్ (వ్యక్తిత్వ హక్కులు) ఉల్లంఘన జరిగిందంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు మధ్యంతర ఉపశమనం కల్పించేందుకు నిరాకరించింది. తన పేరు, ఫోటోలను దుర్వినియోగం చేస్తూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను తొలగించాలని కోరుతూ ఆయన కోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ కేసులో వ్యక్తిత్వ హక్కుల ఉల్లంఘన ఏమీ లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్ ధర్మాసనం.. ప్రాథమికంగా పరువు నష్టం కలిగించేలా ఉన్నట్లు గుర్తించిన ఐదు సోషల్ మీడియా పోస్టులను, పత్రాలను తక్షణమే తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. వీటి మినహా సామాజిక మాధ్యమాల్లో ఉన్న మిగిలిన కంటెంట్ ఏదీ పరువు నష్టం కలిగించేలా లేదని, అందువల్ల మిగతా పోస్టుల విషయంలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని కోర్టు స్పష్టం చేసింది. రాజకీయ నాయకులపై వచ్చే విమర్శలు, రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా వాక్ హక్కుల మధ్య ఖచ్చితమైన సమతుల్యతను పాటించాల్సిన అవసరం ఉందని కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. రాజకీయ క్షేత్రంలో తీసుకునే నిర్ణయాలపై వచ్చే విమర్శలను పర్సనాలిటీ రైట్స్ పరిధిలోకి తీసుకురాలేమని అభిప్రాయపడింది.ు

## 'పాక్'లో కూలిన ట్యూషన్ సెంటర్ పైకప్పు.. 14 మంది మృతి!



లాహోర్: పాకిస్తాన్‌లోని లాహోర్ నగరంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కాహ్నా జిల్లా పరిధిలోని ఈద్గా బస్తీ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఒక నివాస భవనం పైకప్పు కూలిపోయింది. అక్కడ ఒక ప్రైవేట్ ట్యూషన్ సెంటర్ నిర్వహిస్తున్నారు. ఈ ఘటనలో 14 మంది పాఠశాల విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన సమయంలో ఏడు నుండి 13 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు క్లాసులో ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే రంగంలోకి దిగిన సహాయక బృందాలు, స్థానికులు శిథిలాల నుండి 20 మందిని సురక్షితంగా బయటకు తీశారు. గాయపడిన వారిలో ఒక మహిళా ఉపాధ్యాయురాలితో పాటు మరో ఐదుగురు విద్యార్థులు ఉన్నారు. వీరిని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. భవనంపై కార్మికులు పనులు చేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగిందని, నాణ్యతా లోపమే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది. ప్రమాదానికి సంబంధించి కాంట్రాక్టర్‌తో సహా ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ విషాద ఘటనపై పాకిస్తాన్ ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మరణించిన విద్యార్థుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, పంజాబ్ ముఖ్యమంత్రి మరియం నవాజ్ ఈ ప్రమాదానికి కారణమైన వారిని గుర్తించి, వారిపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీసులను, జిల్లా అధికారులను ఆదేశించారు.

# నాటోతో అమెరికాకు తల్లాక్?




ద నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్.. క్లుప్తంగా నాటో.. ఇప్పుడు నాటో-అమెరికా మధ్య ఇడుపు కాయితం.. అదే విడాకులు జరగనున్నాయా? నాటో నుంచి అమెరికా పూర్తిగా వైదొలిగిపోతుందా? అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ (ఫ్రావ్వ ఎవస్త్రంవ్ష్ట్ర) దీనిపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఒకవేళ సైనిక అత్యవసర పరిస్థితి లేదా యుద్ధం వస్తే.. నాటో కూటమికి ఎలాంటి సైనిక సహాయం పంపాలనే నియమాలను ఆయన మార్చేశారు. దీని సారాంశం ఏమిటంటే.. నాటో దేశాలకు ఇకపై అమెరికా మద్దతు చాలా చాలా తక్కువగా ఉంటుంది.

### నాటోకు ఈ సపోర్ట్ ఉండదు..

- విమాన వాహక నౌకలు ఉండవు
- క్యారియర్ యుద్ధ విమానాలు ఉండవు
- ఖచ్చితమైన లక్ష్యాలను ఛేదించే ఆయుధాలు ఉండవు
- లాజిస్టికల్ సరఫరా (రవాణా సదుపాయాలు) ఉండదు
- శాటిలైట్ మద్దతు కూడా చాలా పరిమితంగా ఉంటుంది.

### చైనాతో యుద్ధానికి సిద్ధం??

అమెరికా అధికారిక ప్రకటన ప్రకారం.. చైనాతో ఏ క్షణంలోనైనా యుద్ధం రావచ్చనే ఉద్దేశంతో అమెరికా పనిచేయాలని హెగ్సెత్ భావిస్తున్నారు. అందుకే.. చైనాతో పోరాడటానికి అవసరమయ్యే ఏ సైనిక వనరులను కూడా ఇతర ప్రాంతాలకు తరలించకూడదని నిర్ణయించారు. ఇక అనధికారికంగా చూస్తే ఇరాన్ యుద్ధం తర్వాత, ఒకే సమయంలో ఒకటి కంటే ఎక్కువ యుద్ధాలు చేసే సామర్థ్యాన్ని అమెరికా కోల్పోయింది. అన్ని వనరులను కేవలం చైనా కోసమే కేటాయించాలని అమెరికా నిర్ణయించుకున్నప్పుడు, ఇక ప్రపంచంలో మరెక్కడా జోక్యం చేసుకోలేదు. ఇరాన్ యుద్ధాన్ని ట్రంప్ ప్రభుత్వం నడిపిన తీరు వల్ల, తూర్పు అర్ధగోళం నుంచి అమెరికా తన పట్టును కోల్పోతుందనేది నిర్వివాదాంశం..! రాజకీయంగా ట్రంప్ ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చేసింది. అదేంటంటే.. ఐరోపా ఇక తనను తాను కాపాడుకోవాలే తప్ప.. అమెరికా సాయం ఉండదు.

### భవిష్యత్ ఏమిటి?

అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంతో.. నాటో కూటమి పేపర్‌పై మాత్రమే మిగిలి ఉంటుంది. యుద్ధం ప్రారంభం కావడానికి ముందే అమెరికా చేతులెత్తేస్తే, ఐరోపా దేశాల వద్ద లేని ప్రత్యేకమైన అమెరికన్ ఆయుధాలు రావని తేలిపోతే.. ఇక నాటో కూటమికి అర్థమే ఉండదు. దీంతో, నాటో కథ ముగిసినట్లే అవుతుంది!. 1949 నుండి నాటో ప్రణాళిక ఎలా ఉందంటే అమెరికా కొన్ని పెద్ద సైనిక సామర్థ్యాలను అభివృద్ధి చేస్తుంది, ఐరోపా దేశాలు వాటిని చేయవు. ఐరోపా దేశాలు ఎప్పుడూ అమెరికాపై ఆధారపడేలా చేయడం కోసమే యూఎస్ఏ అలా చేసింది. ఒకవేళ యుద్ధం వస్తే, వారి సైన్యాలన్నింటినీ అమెరికానే కమాండ్ చేయాలనేది దాని ఆలోచన. కానీ ఆ వ్యవస్థ ఇప్పుడు ముగిసిపోయింది. ఐరోపాలో అమెరికా తన సైనిక ప్రభావాన్ని కోల్పోయింది.

### ఐరోపాకు కింకర్తవ్యమ్..?

ఇప్పుడు ఐరోపా దేశాలు తమను తాము రక్షించుకోవడానికి సిద్ధమవుతున్నందున, అమెరికాతో ఉన్న 'ఇంటర్ఆపరబిలిటీ' అంటే.. కలిసి పనిచేసే సామర్థ్యం దెబ్బతింటుంది. అమెరికా ఆయుధ వ్యవస్థలు చాలా దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించడానికి, ఎక్కువ కాలం మన్నికగా ఉండటానికి డిజైన్ అయ్యాయి. కానీ ఐరోపా దేశాలు ఎదుర్కొనే యుద్ధాలు అలాంటివి కావు. ఒక యుద్ధంలో తమ సైన్యాన్ని నడిపించే అమెరికాతో కలిసి పనిచేయడం కోసమే ఐరోపా దేశాలు ఇంతకాలం అమెరికా ఆయుధాలను కొనుగోలు చేశాయి. కానీ అమెరికా సైన్యమే రానప్పుడు, ఇక ఆ ఆయుధాలను వాడటంలో ఎలాంటి అర్థం లేదు. ప్రస్తుత డ్రోన్ల యుగంలో.. అమెరికా తరహా ఆయుధ వ్యవస్థలను నిర్మించుకోవడానికి ఐరోపాకు 10 నుండి 15 ఏళ్ల సమయం లేదు. అంత వేగంగా వాటిని నిర్మించలేరు. కాబట్టి, వారు ఉక్రెయిన్ తరహా ఆయుధాలను తయారు చేసుకుంటారు. వీటికి బ్యాకప్‌గా బహుళ-దేశాల అణ్వాయుధ రక్షణను ఏర్పాటు చేసుకుంటారు. ఇది ఎలా సాగుతుందో కాలమే చెప్పాలి. సరిగ్గా ఒక సంవత్సరంలోనే ఐరోపా, అమెరికా సైన్యాలు కలిసి పనిచేసే సామర్థ్యాన్ని కోల్పోతాయి. ఒకవేళ ఏదైనా కారణం వల్ల వారు కలిసి పనిచేయాల్సి వచ్చినా, వేర్వేరు కమాండ్ స్ట్రక్చర్స్, వేర్వేరు వ్యూహాలతో పనిచేయాల్సి ఉంటుంది. వాషింగ్టన్ తీసుకున్న ఈ రాజకీయ నిర్ణయం వల్ల నాటో కూటమికి చరమగీతం పాడినట్లవ్వడమే కాకుండా.. ఐరోపా దేశాలు తీసుకునే ఆయుధ కొనుగోలు నిర్ణయాలు కూడా ఈ కూటమిని శాశ్వతంగా ముగించేలా చేస్తాయి. నాటో (చీయూ) ప్రయాణం చాలా అద్భుతంగా సాగింది. కానీ ఇప్పుడు అమెరికా ఒక వ్యూహాత్మక విచ్ఛిన్నం , సరికొత్త ప్రపంచ సమీకరణాల వైపు అడుగులు వేస్తోంది. ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఐరోపా, అమెరికా ఒకే వైపు కాకుండా, రెండు వేర్వేరు ధ్రువాలుగా మిగిలిపోయే ప్రమాదం లేకపోలేదు.

# డేటా సెంటర్లపై బేజారు



చార్లీ చాప్లిన్ అద్భుత దృశ్యకావ్యాల్లో ఒకటైన 'గోల్డ్ రష్' నిరుడు శతవసంతాలు పూర్తిచేసుకుంది. 1890ల్లో కెనడాలోని క్లోన్‌డైక్ ప్రాంతంలో బంగారం గనులున్నాయని వెల్లడై ప్రపంచం నలుమూలలనుంచీ వేలాదిమంది జనం అక్కడికి పరుగులు తీయడం, పోటీపడటం కథాంశం. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ కృత్రిమ మేధ(ఏఐ)కి సంబంధించిన డేటా సెంటర్లలో పెట్టుబడుల్ని ఆకర్షించటానికి అలాగే పరుగులు తీస్తున్నాయి. నిరుడు అక్టోబర్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరం విడుదల చేసిన విశ్లేషణ డేటా సెంటర్ల సామర్థ్యం మరో నాలుగేళ్లలోనే మూడు రెట్లు పెరుగుతుందని అంచనా వేసింది. అదే సమయంలో తీవ్ర ఉష్ణోగ్రతలు, కరువుకాటకలు, ఇతర వాతావరణ దుష్ఫలితాల కారణంగా డేటా సెంటర్ల వార్షిక ఖర్చులు 2035కు 8,100 కోట్ల డాలర్లనుంచి 2065 నాటికి 16,800 కోట్ల డాలర్లకు పెరుగుతాయని అంచనా వేసింది. ఇప్పటికే క్లౌడ్ కంప్యూటింగ్ నిర్వహించటానికి... ఓటీటీలు, యూట్యూబ్‌వంటి వాటికోసం లైబ్రరీల నిర్వహణకూ, ఇతరేతర వినియోగానికీ డేటా సెంటర్లున్నాయి. ఏఐ రాకతో ఇవి మరింతగా పెరుగుతున్నాయి. డేటా సెంటర్ల విస్తరణతోపాటే వాటికి సంబంధించిన అవగాహన మొదలైంది. వాటివల్ల కలిగే దుష్పరిణామాల గురించి ఇప్పుడిప్పుడే అందరికీ తెలుస్తోంది. ఆన్‌లైన్ సెర్చ్‌లతో పోలిస్తే ఏఐ ఆధారిత సెర్చ్‌లు పది రెట్లు అధిక విద్యుత్‌ను తీసుకుంటున్నా యని గణాంకాలు తేల్చాయి. ఈమధ్య విడుదలైన ఐక్యరాజ్యసమితికి చెందిన యూనివర్సిటీ అధ్యయన నివేదిక డేటా సెంటర్లను చల్లబరచడానికి బిలియన్లకొద్దీ లీటర్ల స్వచ్ఛమైన తాగునీరు ఆవిరైపోతున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ డేటా సెంటర్ల వల్ల తాగునీటి హక్కులకూ, వ్యవసాయానికీ తీవ్ర విఘాతం కలుగుతోందని హెచ్చరించింది. వీటిని అనుమతించే ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో పునరుత్పాదక ఇంధన వనరు లున్న ప్రాంతాలనే ఎంచుకునేలా చూడాలని సూచించింది. వినియోగిస్తున్న నీరు ఆవిరయ్యే ప్రస్తుత విధానానికి బదులు నీటి అవసరం లేని ఎయిర్ కూలింగ్, లిక్విడ్ ఇమ్మర్షన్ కూలింగ్‌వైపు మారేలా డేటా సెంటర్లపై ఒత్తిడి తేవాలని ప్రభుత్వాలకు సలహా ఇచ్చింది. డేటా సెంటర్లు తాము వినియోగించే నీరు, విద్యుత్ ఎంతో... విడుదలయ్యే కర్బన ఉద్గారాల పరిమాణం ఎంతో తెలిపే డేటాను అందరికీ అందుబాటులో ఉంచేలా నిబంధనలు రూపొందించాలని తెలిపింది. డేటా సెంటర్లపై అక్కడక్కడా ఆందోళనలు పెరుగుతున్నాయి. ఐర్లాండ్ రాజధాని డబ్లిన్‌లో ఈ సెంటర్లు పెరగటాన్ని నిరసిస్తూ ఉద్యమాలు జరగటంతో కొత్తవాటిపై కఠిన మైన ఆంక్షలు విధించారు. నెదర్లాండ్స్‌లో కూడా రైతులు, పర్యావరణవేత్తలు ఆందోళ నలు చేశారు. దాంతో హైపర్‌స్కిల్ డేటాసెంటర్ల నిర్మాణాలను ప్రభుత్వం తాత్కాలికంగా నిషేధించింది. సింగపూర్‌లో పర్యావరణహిత సెంటర్లకు పరిమితమైన అనుమతు లిస్తున్నారు. చిలీలో డేటా సెంటర్ ఏర్పాటుపై జనం తిరగబడటంతో గూగుల్ సంస్థ గాలితో చల్లబరిచే సాంకేతికత దిశగా ప్రాజెక్టును డిజైన్ చేసుకుంది. ఏడాదిలో 365 రోజులూ వేలాది సర్వర్ రాక్‌లూ, డిజిటల్ డేటాను భద్రపరిచే హార్డ్ డ్రైవ్‌లూ, నెట్‌వర్కింగ్ పరికరాలూ, లక్షలసంఖ్యలో యూపీఎస్‌లు పనిచేస్తుండటంవల్ల వాటిని చల్లబరచటానికి నిరంతరాయంగా నీరు అవసరమవుతుంది. భారీగా విద్యుత్ కావలసివస్తుంది. ఇక ఆ సెంటర్లలోవాడే భారీ కూలింగ్ ఫ్యాన్లు , ఇండస్ట్రియల్ ఏసీల వల్ల ఒకరకమైన ధ్వని తప్పదు. పగలు ఇతర చప్పుళ్లతో ఇది కలిసిపోయినా, రాత్రివేళల్లో మూడు నాలుగు కిలోమీటర్ల మేర ఈ ధ్వని వినబడుతుంది. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో, అమెరికాలోని వర్జీనియాలో కేవలం ఈ కారణం వల్లే స్థానికులు కోర్టులకెక్కారు. ప్రజల ఒత్తిళ్లతో ఈమధ్య కాలిఫోర్నియాలోని ఒక మున్సిపాలిటీ కొత్త డేటా సెంటర్లపై నిషేధం విధించింది. వీటన్నిటి నేపథ్యంలో నీటి అవసరం పెద్దగా లేని సాంకేతికతలు వస్తున్నాయి. ఏఐ ఆధారిత సాంకేతికత ద్వారా ఒక్క చుక్క నీరు కూడా అదనంగా వినియోగించకుండా కట్టడి చేస్తున్నారు. ప్రభుత్వాలు పారదర్శకంగా వ్యవహరిస్తే, ఆ సెంటర్లు వినియోగించే పర్యావరణహిత సాంకేతికతల సమాచారాన్నీ, వాటి ఉద్గారాల పరిమాణాన్నీ ప్రజలకూ, పర్యావరణవేత్తలకూ అందుబాటులో ఉంచితే ప్రజల్లో ఉండే ఆందోళన తగ్గుతుంది.

# 'పుట్టుకతో పౌరసత్వం' సబబే

**ఈ దేశంలో జన్మించిన ప్రతి ఒక్కరూ ఇక్కడి పౌరులే**

**అమెరికా సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు**

**ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వు కొట్టివేత**

**అది రాజ్యాంగ విరుద్ధమని న్యాయస్థానం స్పష్టీకరణ**

**అమెరికాలో నివసిస్తున్న విదేశీయులకు భారీ ఊరట**



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలసల విధానానికి దేశ అత్యున్నత న్యాయస్థానంలో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. అమెరికాలో నివసిస్తున్న విదేశీయులకు భారీ ఊరట లభించింది. అమెరికా గడ్డపై జన్మించినవారికి పౌరసత్వం ఇవ్వడం సమంజసమేనని అమెరికా సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. 'జన్మతః పౌరసత్వం'వెసులుబాటుకు కళ్లెం వేస్తూ డొనాల్డ్ ట్రంప్ 2025 జనవరిలో జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వును న్యాయస్థానం మంగళవారం కొట్టివేసింది. అమెరికాలో చట్టవిరుద్ధంగా లేదా తాత్కాలికంగా నివసిస్తున్న వారికి పుట్టిన పిల్లలు అమెరికా పౌరులు కారని తేల్చిచెబుతూ ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపట్టింది. జన్మతః పౌరసత్వం విస్తృత భావనను సమర్థించింది. తల్లిదండ్రులు అమెరికాలో చట్టవిరుద్ధంగా లేదా తాత్కాలికంగా ఉన్నప్పటికీ.. వారికి పుట్టిన పిల్లలకు 14వ రాజ్యాంగ సవరణ అమెరికా పౌరసత్వాన్ని కల్పిస్తోందని సుప్రీంకోర్టు పేర్కొంది. ట్రంప్ ఆర్డర్‌ను నిలిపివేస్తూ దిగువ కోర్టు ఇచ్చిన ఉత్తర్వును సుప్రీంకోర్టు 6--3 తీర్పుతో సమర్థించింది. ఈ దేశంలో జన్మించిన ప్రతి ఒక్కరూ ఇక్కడి పౌరులేనని(చాలా పరిమితమైన మినహాయింపులతో) సుప్రీంకోర్టు న్యాయమూర్తులు చరిత్రాత్మక తీర్పునిచ్చారు. అంతర్యుద్ధం తర్వాత ఆమోదించిన 14వ సవరణపై సుదీర్ఘకాలంగా ఉన్న అవగాహనపై, ఇటీవలి ఫెడరల్ చట్టాలపైనా ఆధారపడి ఈ తీర్పును వెలువరించారు. "అప్పుడైనా, ఇప్పుడైనా పౌరసత్వం అంటే హక్కులను కలిగి ఉండే హక్కు. అంటే రాజకీయ సమాజంలో స్వేచ్ఛగా పాలుపంచుకునే హక్కు. 14వ రాజ్యాంగ సవరణను రూపొందించినవారు.. ఈ దేశంలో స్వేచ్ఛగా జన్మించిన ప్రతి వ్యక్తికీ పౌరసత్వం హామీని వర్తింపజేశారు. ఆ వాగ్దానాన్ని ఈ రోజు మనం నిలబెట్టుకుంటున్నాం"అని న్యాయమూర్తి జస్టిస్ జాన్ రాబర్ట్స్ తమ తీర్పులో వెల్లడించారు. ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను ఆరుగురు జడ్జీలు వ్యతిరేకించగా, ముగ్గురు సమర్థించారు.

### 'బర్త్ టూరిజం'ఆందోళనకరం: డి.జాన్ సౌర్

అమెరికాలో జన్మించిన విదేశీయుల పిల్లలకు పౌరసత్వం విషయంలో ట్రంప్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ట్రంప్ నిర్ణయాన్ని యూఎస్ సొలిసిటర్ జనరల్ డి.జాన్ సౌర్ సమర్థించారు. జన్మతః పౌరసత్వ నిబంధనను ప్రధానంగా పూర్వకాలంలో బానిసలుగా ఉన్నవారికి, వారి పిల్లలకు పౌరసత్వం మంజూరు చేయడానికి తీసుకొచ్చినట్లు చెప్పారు. అమెరికాలో 'బర్త్ టూరిజం'విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. పుట్టే పిల్లలకు అమెరికా పౌరసత్వం కోసమే విదేశీయులు ప్రత్యేకంగా ఇక్కడికి వస్తున్నారని విమర్శించారు. అయితే, ఇందులో నిజం ఎంతో చెప్పాలని న్యాయమూర్తులు ప్రశ్నించగా, కచ్చితమైన గణాంకాలు లేవని అంగీకరించారు. అమెరికా రాజ్యాంగం, న్యాయపరమైన నిర్ణయాలు, వ్యాఖ్యానాలు జన్మతః పౌరసత్వాన్ని బలంగా సమర్థిస్తున్నాయని పిటిషనర్లు వాదించారు. ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వు అమల్లోకి వస్తే తమ పౌరసత్వ హక్కులకు ముప్పు వాటిల్లుతుందని చెప్పారు. ట్రంప్ ఉత్తర్వులు ప్రతికూల పరిణామాలకు దారితీసే అవకాశం ఉందని న్యాయ నిపుణులు హెచ్చరించారు. అమెరికాలో ఏటా జన్మించే దాదాపు 2,50,000 మంది శిశువులపై దీని ప్రభావం పడే అవకాశం ఉందని, అలాగే లక్షలాది కుటుంబాలు తమ శిశువుల పౌరసత్వ హోదాను నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని నిపుణులు వెల్లడించారు.

### ట్రంప్‌కు ఈ ఏడాది రెండో పరాభవం

సుప్రీంకోర్టులో ఈ కేసు మౌఖిక వాదనల సందర్భంగా ఒకసారి డొనాల్డ్ ట్రంప్ స్వయంగా హాజరయ్యారు. సుప్రీంకోర్టు ఎదుట హాజరైన తొలి సిట్టింగ్ అమెరికా అధ్యక్షుడిగా రికార్డుకెక్కారు. కానీ, కేసులో విచారణ ముగియక ముందే అక్కడినుంచి వెళ్లిపోయారు. అమెరికా అత్యున్నత న్యాయస్థానం ఈ ఏడాది ట్రంప్ కీలక విధానపరమైన నిర్ణయాన్ని రద్దు చేయడం ఇది రెండోసారి. ప్రపంచవ్యాప్తంగా విధించిన విస్తృతమైన సుంకాలను కోర్టు ఈ ఏడాది ఫిబ్రవరిలో కొట్టివేసింది. తాజాగా ట్రంప్ పరిపాలనా యంత్రాంగానికి మరో ఎదురుదెబ్బ తగిలినట్లయ్యింది. జన్మతః పౌరసత్వం అనేది వలస వ్యవస్థ దుర్వినియోగాన్ని ప్రోత్సహిస్తుందని ట్రంప్ ఆరోపిస్తున్నారు. ఆయన విధించిన ఆంక్షలను పలు దిగువ న్యాయస్థానాలు నిలిపివేశాయి. దాంతో అవి అమెరికాలో ఎక్కడా అమల్లోకి రాలేదు. జన్మతః పౌరసత్వం విషయంలో కోర్టు తనకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చే అవకాశం ఉందని ట్రంప్ ముందే గ్రహించారు. 'బుద్ధిలేని న్యాయమూర్తులు'అని ఆక్షేపిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. పుట్టబోయే శిశువులకు అమెరికా పౌరసత్వం దక్కడం కోసం ప్రసవించడానికి అమెరికాకు ఇతరదేశాల ధనిక గర్భిణి స్త్రీలపైనా విమర్శలు ఎక్కుపెట్టారు.

### విభేదించిన ముగ్గురు జడ్జీలు

### ట్రంప్ ఉత్తర్వును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు

ఇచ్చిన తీర్పుతో ధర్మాసనంలోని ముగ్గురు న్యాయమూర్తులు విభేదించారు. జస్టిస్ క్లారెన్స్ థామస్, జస్టిస్ నీల్ గోర్సచ్, జస్టిస్ శామ్యూల్ అలిటో ఈ తీర్పును ఆక్షేపించారు. 14వ రాజ్యాంగ సవరణను రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. కోర్టు తీవ్రమైన పొరపాటు చేసిందని అన్నారు. కేవలం బిడ్డకు జన్మనిచ్చు, వెంటనే స్వదేశాలకు తిరిగి వెళ్లే 'బర్త్ టూరిస్టుల'ను ప్రోత్సహిస్తారా? అని నిలదీశారు. కోర్టు అసాధారణ నిర్ణయం తీసుకుందని, ఇది విచారకరమని పేర్కొన్నారు. ఈ మేరకు వారు 91 పేజీల అసమ్మతి లేఖ రాశారు.

# ఉరుసు వేడుకలకు ఆహ్వానం..



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం తాండూరులో నిర్వహించనున్న ఉరుసు వేడుకలకు టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి ని కమిటీ సభ్యులు బుధవారం ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.తాండూరు మండలంలో హజ్రత్ బాబా మక్దూం షాహిద్ ఆర్ఎ,హజ్రత్ బాబా మక్కు షాహిద్ ఆర్ఎ లో ఈనెల10,11న నిర్వహిస్తున్న ఉర్స్ షరీఫ్,కవ్వాలి కార్యక్రమానికి హాజరుకావాలని ఆయనను కోరారు.ఆహ్వానం అందజేసిన వారిలో తాండూరు మైనార్టీ ఉర్స్ కమిటీ అధ్యక్షులు,మాజి ఎంపిపి సిరంగి శంకర్,తాండూరు మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ ముడిమడుగుల సురేష్,కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండి ఈసా తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల రెండో విడతలో ఏజెన్సీ ప్రాంతాలకు ప్రత్యేక కేటాయింపు..

– మంత్రి – పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన ఆదివాసి గిరిజన ఎమ్మెల్యేలు..



ములుగు జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :-తెలంగాణ రాష్ట్రంలో ఐటీడీఏ ల పరిధిలోని ఏజెన్సీ నియోజకవర్గాలకు రెండో విడత. ఇందిరమ్మ ఇండ్లలో ప్రత్యేక కేటాయింపులు చేయాలని కోరుతూ ఆదివాసి గిరిజన ఎమ్మెల్యేలు మంత్రి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. మొదటి విడుదల 1500 చొప్పున అదనంగా ఇండ్లు ఇవ్వాలని పేర్కొన్నారు. దీనిపై మంత్రి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మంత్రి. ధనసరి అనసూయ సీతక్క. ఎమ్మెల్యేలు- తెల్లం వెంకటరావు. బొజ్జు కోరం కనకయ్య . ఉన్నారు...

# వైద్యులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు.

చిల్డ్రన్స్ స్పెషలిట్స్ డాక్టర్ ఎస్. అమరేందర్ను సన్మానించిన

టిడిపి నాయకుడు వెంకటేష్, డాక్టర్స్, సిబ్బంది.



లోకల్ గైడ్,రాజేంద్ర నగర్ : వైద్యుల దినోత్సవ వేడుకలు రాజేంద్ర నగర్ నియోజకవర్గం లోని పలు ఆసుపత్రుల్లో ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైద్యులను వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, వైద్య సిబ్బంది వైద్యులను పుష్ప గుచ్చాలను అందజేసి, షాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆరాంఘర్ చౌరస్తా సమీపంలో రామయ్య హాస్పిటల్ లో చిన్నపిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. అమరేందర్ ను రంగారెడ్డి జిల్లా టిడిపి నాయకుడు ఎన్. వెంకటేష్ వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పూలమాలలు, షాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయనకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా డాక్టర్ ఎస్. అమరేందర్ మాట్లాడుతూ వైద్య వృత్తిలో తాను కోనసాగడం, వ్యాధీ గ్రస్తులకు సేవలందించడం అదృష్టం గా భావిస్తున్నానన్నారు. తన తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించడం వల్లనే తాను ఈ వైద్య వృత్తిలో రాణించడం జరిగిందన్నారు. ఈ వైద్యుల దినోత్సవం నాడు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వం బాధితుని అన్ని విధాల ఆదుకుంటుంది... పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్. మున్సిపల్ వైస్ చైర్మన్ రాగం శెట్టి సత్యనారాయణ.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంగళవారం రాత్రి నుండి బుధవారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి బెల్లంపల్లి పట్టణంలోని17వ వార్డు నివాసి మంతెన శంకర్ ఇల్లు కూలిపోయింది.ఈ విషయం తెలియగానే బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్,బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ రాగం శెట్టి సత్యనారాయణ హుటా హుటిన బాధితుడి ఇంటి వద్దకు వెళ్లి కూలిపోయిన ఇల్లును పర్యవేక్షించి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిదంగా తహసీల్దార్ కు సమాచారం తెలియజేసి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సమస్య తెలిసిన వెంటనే పట్టణ అధ్యక్షులు,మున్సిపల్ వైస్ చైర్మన్ తమ ఇంటికి వచ్చి పరామర్శించి సహాయం అందించేందుకు చర్యలు తీసుకున్నందుకు బాధితుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


# ఓటరు జాబితా సవరణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

"సర్"కార్యక్రమాన్ని బి ఎల్ ఎ లు పూర్తి స్థాయిలో సహకరించాలి – ఏమ్మెల్యే వీర్లపల్లి శంకర్

"సర్ "కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ఫారాలను స్వయంగా పూరించి అవగాహన కల్పించిన ఎమ్మెల్యే



( లోకల్ గైడ్ కొందుర్గ్ )కొందుర్గు మండల పరిధిలో టేకులపల్లి, ఉత్తరాస్ పల్లి గ్రామాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే స్వయంగా ఎన్యూమరేషన్ ఫారాల ను పూరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి ఓటర్లకు



ఎన్యూమరేషన్ ఫారాలను స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని,అర్హులైన ఓటర్లు తమ వివరాలను సరిచూసుకుని ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు అత్యంత కీలకమని, ప్రతి పౌరుడు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.అర్హులైన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి,దామోదర్ రెడ్డి,కృష్ణారెడ్డి,జితేందర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లేష్ గౌడ్,అంజి రెడ్డి,సర్పంచ్లు శ్రీశైలం, అమర్నాథ్ రెడ్డి,హాకా సెంటర్ యజమాని నర్సింహా రెడ్డి, పహిల్వాన్,మంత్రి మల్లేష్ పొట్ట సత్యం,పొట్ట రామచంద్రయ్య,శివ, హమీద్,రవీందర్ రెడ్డి,బొట్టు శ్రీను ఆదిల్,శశివర్ధన్,జంగయ్య, వార్డ్ సభ్యులు,అధికారులు తహసీల్దార్ అజమ్ అలీ,ఎంపీడీఓ శ్రీరామ్, ఇంజనీరింగ్ ఆఫీసర్ మధు, జీ.పీ.ఓ లు నరేష్,శ్రీకాంత్ బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్నగర్ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ లు ప్రిన్సిపల్ ఏం పరమేశ్వర్




( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2026 -27 విద్యా సంవత్సరానికి సంబంధించి డిప్లమో ఇంజనీరింగ్ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ పరమేశ్వర్ తెలిపారు. అందుబాటులో ఉన్న కోర్సులు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ రియల్ ఎస్టేట్ అండ్ వాల్యుయేషన్ నందు దరఖాస్తుల స్వీకరణ 01- 07 -2026 నుండి 03-07-2026 మరియు స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ కొరకు ఈ నెల 4వ తేదీ పాలీసెట్ ఉత్తీర్ణులతో పాటు పాలిసెట్ అర్హత సాధించని అభ్యర్థులు, పదవ తరగతి పాస్ అయిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అని ప్రకటనలో తెలియజేశారు. అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, వాటి జిరాక్స్, నిర్ణీత ఫీజుతో తేదీ 04- 07- 2026 రోజు ఉదయం సమయం 9:30 నిమిషాలకు వ్యక్తిగతంగా హాజరుకావాలని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆసక్తి ఉన్న కోర్సుల్లో చేరాలని కోరారు.

# : సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

పంపిణీ చేసిన కొత్తూరు మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబటి ప్రభాకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక గొప్ప వరమని కొత్తూరు మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబటి ప్రభాకర్తో కలిసి ఆయన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో, వైద్య పరంగా ఆపదలో ఉండి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి సకాలంలో ఈ నిధులు అందుతున్నాయని తెలిపారు. లబ్ధిదారులందరూ ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అనంతరం కాంగ్రెస్ సీనియర్ నేత అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ... ఎలాంటి రాజకీయ పార్టీల భేదం లేకుండా, కేవలం అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హెల్మెట్లపై అవగాహన...



పెద్దపల్లి, జులై, 1: (లోకల్ గైడ్ ) ఈరోజు పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారు నిర్వహించిన హెల్మెట్లపై అవగాహన ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న ప్రతి పౌరుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని వాహనం నడిపే వారే కాకుండా వెనుక ఉన్న వారు కూడా తప్పకుండా హెల్మెట్ ధరిస్తే ప్రాణాపాయం నుండి చాలా వరకు తప్పించుకోవచ్చని అలాగే మద్యం సేవించి మరియు సిగ్నల్ క్రాస్ చేయడం ఇలాంటి దుస్సహాసానికి పాల్పడకుండా తమ ప్రాణాలను తానే రక్షించుకోవాలని తద్ ద్వారా తమ పై ఆధారపడే కుటుంబ సభ్యులకు కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మీ జీవితాలను సురక్షితంగా సుఖమయంగా ఉంచుకోగలుగుతారు మీరు పాటించే ఈ నియమనిబంధన వల్ల బయటి వారికి కూడా ఎలాంటి హాని జరగకుండా చూడవచ్చు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ లైన్స్ క్లబ్ సభ్యులు కావేటి రాజగోపాల్ బెల్లంకొండ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర బడ్జెట్ నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి ఆదాయ సమీకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : రాష్ట్ర బడ్జెట్ నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి ఆదాయ సమీకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆదాయ లీకేజీలను పూర్తిగా అరికట్టేందుకు, నిరంతర పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ఒక 'చేజింగ్ సెల్'ను ఏర్పాటు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అధికారులను హెచ్చరించారు.బుధవారం ఎంసీఆర్ హెచ్ఆర్డీలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావుతో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.శాఖలవారీగా సామర్థ్యం పెరగాలి..ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా హెచ్ఎండీఏ (ఃవీణాూ), టీజీఐఐసీ (ు+××జ) సంస్థల ఆదాయ సమీకరణపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్తో పాటు ఇతర కీలక శాఖల్లో జరుగుతున్న లీకేజీలను వంద శాతం అరికట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిపాదించే బడ్జెట్ ఊహాజనితంగా ఉండకూడదని, వాస్తవికత ఆధారంగానే బడ్జెట్ రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి స్పష్టం



చేశారు.భూసేకరణకే ప్రథమ ప్రాధాన్యంఅనుకున్న స్థాయిలో ఫలితాలు సాధించాలంటే శాఖలవారీగా పనితీరు, సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. "పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసేందుకు అనుగుణంగా శాఖలవారీగా బడ్జెట్ను తయారు చేసుకోవాలి. ప్రాజెక్టులకు సంబంధించి ప్రధానంగా భూసేకరణ (ఝఅస ూఎఽబఱంఱశీఅ) ప్రక్రియను మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలి" అని సీఎం పేర్కొన్నారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి ఆయా శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలి ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్సిరిసిల్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 33 వార్డులో నాగుల లక్ష్మీ, నాగుల మనోహర్ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించి.. హౌసింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. కూలీలను, ఇంటి నిర్మాణానికి కావలసిన మెటీరియల్ ను అందుబాటులో పెట్టుకొని పనుల్లో వేగం పెంచాలని తెలిపారు. హౌసింగ్ అధికారులు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి వెయ్యికి పైగా ఎకరాల్లో నాటేందుకు ప్రణాలికలు

జిల్లాలో ఎరువులకు కొరత లేదుజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో ఆయిల్ పామ్ మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్




రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:దీర్ఘకాలిక ఆదాయం సమకూరే ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పంటల వైవిధ్యం, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. అలాగే రైతు వేదికలు, పీఏసీ ఎస్ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘ కాలం పాటు ఆదాయం సమకూరుతుందని వివరించారు. జిల్లాకు సరిహద్దులోని సిద్దిపేట జిల్లాలో నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. వెయ్యిపైగా ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, డ్రిప్, మొక్కలు పంపిణీ చేసే కంపెనీలు సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తున్నాయని తెలిపారు.బుధవారం జిల్లాలోని ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో కలిపి 34 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటామని వెల్లడించారు. గొల్లపల్లిలో రైతు రాజేందర్ రెడ్డి 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటారాని తెలిపారు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో దృష్ట్యా రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని సూచించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు. యూరియా కావలసిన రైతులు ఫెర్టిలైజర్ యాప్ లో తమ వివరాలు నమోదు చేసుకుని కొనుగోలు చేయాలని పిలుపు నిచ్చారు. రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద సహాయకులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు సహకరించేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ లు సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

హెల్ప్ డెస్క్ కేంద్రం ఆకస్మిక తనిఖీ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 01: ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్.ఐ.ఆర్)కు సంబంధించి ఓటర్లకు సహకరించేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని ఒక్కో సర్కిల్ వారీగా ఈ హెల్ప్ డెస్క్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని, ఓటర్లు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటేశ్వర్ జోన్-4 కార్యాలయంలో కొనసాగుతున్న హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని బుధవారం సాయంత్రం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, వివరాల నమోదు విషయంలో ఓటర్లకు ఈ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను స్వయంగా పరిశీలించారు. ఓటర్ల వివరాలను ఎలా చెక్ చేస్తున్నారు, ఏయే అంశాలను పరిశీలిస్తున్నారు తదితర వివరాలను హెల్ప్ డెస్క్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనకై భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియకు ప్రతి ఓటరు సహకరించాలని సూచించారు. ఓటర్లు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం నింపి, నిర్ణీత గడువులోపు బూత్ లెవెల్ అధికారులకు అందించాలని సూచించారు. గడువు పొడిగింపు అంశం జిల్లా యంత్రాంగం పరిధిలో లేనందున, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు లోపు తప్పకుండా ఎన్యూమరేషన్ ఫారంను నింపి బీ.ఎల్.ఓలకు అందించాలని హితవు పలికారు. లేనిపక్షంలో ఆగస్టు 5వ తేదీన ప్రచురించబడే ముసాయిదా ఓటరు జాబితాలో పేరు కోల్పోతారని అన్నారు. ఓటర్ల వివరాల పరిశీలనలో ఇబ్బందులు ఉంటే హెల్ప్ డెస్క్ కేంద్రాలను సందర్శించాలని సూచించారు. బీ.ఎల్.ఓలతో పాటు ఏఈఆర్ఓ లు, ఈ.ఆర్.ఓలను కూడా సంప్రదించవచ్చని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 95శాతం ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ పూర్తయ్యిందని, నిజామాబాద్ నగరంలో 65 శాతం పూర్తయ్యిందని కలెక్టర్ తెలిపారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతి ఓటరు గడువులోపు ఫారంలు పూరించి బీ.ఎల్.ఓలకు అందించాలని అన్నారు. మ్యాపింగ్ చేసుకోని వారితో పాటు ఇంతకుముందే మ్యాపింగ్ అయిన వారు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలను నింపి బీ.ఎల్.ఓకు అందించాలని సూచించారు. ఆన్లైన్ లో ఎన్నికల సంఘం వెబ్ సైట్ ద్వారా కూడా ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకోవచ్చని అన్నారు. కాగా, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సంబంధించి ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని, ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలు సరిగా లేని వారికి సైతం ఈ నెల 24వ తేదీ అనంతరం ఈ.ఆర్.ఓలు నోటీసులు అందించి హియరింగ్ నిర్వహిస్తారని, సంబంధిత ధృవీకరణ పత్రాలు పరిశీలించి అర్హత కలిగిన వారి పేర్లను ఓటరు జాబితాలో చేర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కాగా, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు ఆయా రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల నుండి బీ.ఎల్.ఏలు ప్రతి రోజు 50 వరకు ఎన్యూమరేషన్ ఫారంలు సేకరించి బీ.ఎల్.ఓలకు అందించవచ్చని అన్నారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\